నమస్తే తెలంగాణ
సిద్దిపేట

వాతావరణం
గరిష్ఠం 30.3⁰
కనిష్ఠం 12.8⁰

శుక్రవారం 5, జనవరి 2018 ntnews.com ntsiddipet.com పేజీలు : 16





పంచాయతీ పోరుకు
సన్నాహాలు

- జూలైతో ముగియనున్న ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం
- 399 పంచాయతీల్లో 5,75,342 మంది ఓటర్లు
- ఇటీవల నూతనంగా 7 పంచాయతీల ఏర్పాటు
- జిల్లాలో మరో 99 పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు
- కొత్త పంచాయతీలపై త్వరలోనే ప్రభుత్వ నిర్ణయం
- ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో అధికారులు
- మహారాష్ట్రలోని ఔరద్ నుంచి 1781 బ్యాలెట్ బాక్సులు
- ఈనెల 11న హైదరాబాద్‌లో జిల్లా అధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ సమావేశం

9

గ్రామ పంచాయతీ ఎన్నికల సమరానికి సన్నాహాలు మొదలయ్యాయి.. నిర్ణీత గడువులోగా పంచాయతీ ఎన్నికలను నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ తన ఏర్పాట్లలో వేగం పెంచింది. ప్రస్తుత పాలకవర్గం పదవీ కాలం జూలైతో ముగియనున్నది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఏప్రిల్ లేదా మే నెలలో ఎన్నికలు జరుపాలనే ఆలోచనలో ఎన్నికల కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాగా, ఈ నెల 11న హైదరాబాద్‌లో జిల్లా అధికారులతో ఎన్నికల కమిషన్ సమావేశం నిర్వహించనుంది. మహారాష్ట్రలోని ఔరద్ ప్రాంతం నుంచి 1,781 బ్యాలెట్ బాక్సులను తెప్పించాలని జిల్లా అధికారులకు ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం జిల్లాలో 399 గ్రామ పంచాయతీలుండగా, మూడు మాసాల కిందట జిల్లాలో 7 నూతన గ్రామపంచాయతీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో జిల్లాలో పంచాయతీల సంఖ్య 406కు చేరింది. ఇవి కాకుండా వివిధ మండలాల నుంచి నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయాలని వచ్చిన 99 ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా అధికారులు పంపించారు. కాగా, నూతన పంచాయతీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

- సిద్దిపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ

'రామసముద్రం చెరువు'కు
మరిన్ని సొబగులు

16

- చెరువు అభివృద్ధికి ముందుకొచ్చిన 'అంతరిక్ష్ ఏవియేషన్'
- మల్టీగేమింగ్, అడ్వెంచర్ గేమ్, స్పీడ్‌బోట్ సౌకర్యాల కల్పన
- రూ. 50 లక్షలతో పైలాన్ ఏర్పాటు
- చెరువును సుందరంగా చేసి సీఎంకు కానుకగా ఇస్తాం
- శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్ సోలిపేట

నిర్లక్ష్యం వద్దు



- బియ్యం వచ్చిన మొదటి రోజు నుంచే రేషన్ ఇవ్వాలి
- రేషన్ బియ్యాన్ని అమ్మినా, కొన్నా జైలు శిక్ష
- డీఎస్‌వో వెంకటేశ్వర్లు
- జిల్లాలో విస్తృత తనిఖీలు
- దుబ్బాకలో బియ్యం స్టాక్ పాయింట్ ప్రారంభం

3

సబ్సిడీ గొర్రెలపై నిఘా



- గొర్రెలను అమ్మినా, కొన్నా కఠిన చర్యలు
- పశుసంవర్ధకశాఖ, పోలీసు శాఖలకు కలెక్టర్ ఆదేశాలు
- అప్రమత్తమైన అధికారులు
- జిల్లా 16,824 యూనిట్లు మంజూరు
- మొదటి విడత 8,990 యూనిట్లు పంపిణీ
- గొర్రెల పంపిణీలో జిల్లాది మూడో స్థానం

8



రైల్వే పనులను పరిశీలిస్తున్న తూప్రాన్ ఆర్డీవో మధు, అధికారులు

పనులు ధనాధన్

- శరవేగంగా కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్ పనులు
- భూనిర్వాసితులతో సమావేశమవుతున్న రెవెన్యూ అధికారులు
- తగిన పరిహారం చెల్లింపు, ముందుకొస్తున్న యజమానులు
- 165 ఎకరాలకు ఇప్పటికే 110 ఎకరాల భూసేకరణ పూర్తి
- మిగతా 55 ఎకరాల సేకరణకు వడివడిగా చర్యలు

10

పారదర్శకంగా మిషన్ కాకతీయ పనులు

మిరుదొడ్డి : చెరువు, కుంటల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే సహించేది లేదని ఇరిగేషన్ డీఈ(క్యూసీ) ఎం.శ్రీనివాసరావు హెచ్చరిం చారు. గురువారం కూడవెల్లి వాగులో రూ.35 లక్షల చెక్ డ్యాం, నాగయ్యవాగులో రూ.30 లక్షల చెక్ డ్యాం, రూ.1 కోటి 35 లక్షలతో చేపట్టిన పెద్ద చెరువు పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పెద్ద చెరువు కట్టపై మట్టి కొట్టుకు పోకుండా గడ్డి విత్తనాలను చల్లాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. బతుకమ్మ మెట్లను నిర్మించే క్రమంలో కింది భాగంలో సీసీ వేసి గట్టి పడిన తర్వాతే మెట్లను నిర్మించాలన్నారు. డీఈ వెంట ఏఈ గౌరీశ్, మిరుదొడ్డి ఇరిగేషన్ ఏఈ విజయ్‌కుమార్ టీఆర్‌ఎస్ నేత నరేందర్‌రెడ్డి ఉన్నారు.

చెరువు కుంటల పనుల్లో నాణ్యతలో రాజీ పడం

తొగుట : మండలంలోని పెద్ద మాసాన్‌పల్లి పెద్ద చెరువు, కూడవెల్లి వాగుపై లింగంపేట సమీపంలో చేపట్టిన చెక్‌డ్యాం పనుల గురువారం శ్రీనివాసరావు పరిశీలించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడేదిలేదని స్పష్టం చేశారు. చిన్నపాటి పొరపాట్లు చేసినా సహించమని, పనుల విషయంలో ప్రజలు కూడా దృష్టిసారించి నాణ్యతగా జరిగేట్లు చూసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట క్యూసీ ఏఈ గౌరవ్, ఐబీ తొగుట ఎఈఈ మమత ఉన్నారు.



మిరుదొడ్డి : పెద్ద చెరువు పనులను పరిశీలిస్తున్న డీఈ శ్రీనివాసరావు



తొగుట : కూడవెల్లి చెక్‌డ్యాంను పరిశీలిస్తున్న ఐబి క్వాలిటీ కంట్రోల్ డీఈఈ శ్రీనివాస రావు, ఎఈ గౌరవ్, ఏఈఈ మమత

కూడవెల్లి జాతరలో
జానపద సంబురాలు

దుబ్బాక,నమస్తే తెలంగాణ : దుబ్బాక మండలం కూడవెల్లి రామలింగేశ్వారాయంలో ఈ నెల 16వ తేదీ నుంచి జాతర కొనసాగుతున్నందున సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు కళాకారులు శ్యాంసుందర్, పల్లే మహిపాల్‌లు తెలిపారు. దుబ్బాకలో ప్రభుత్వ అతిథిగృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి చొరువతో కూడవెల్లి జాతరకు ప్రాముఖ్యత వచ్చిందని, అక్కడికి వచ్చే అశేష భక్త సమూహాలను ఆహ్లాదపరిచేందుకు ప్రత్యేకంగా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేగాకుండ తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే ఒగ్గు కథ, డోలు దెబ్బ, యక్షగానం, దాసరి భాగవతం తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆసక్తి గల కళాకారులు సెల్ నెంబరు 99082 37658, 96522 97740 లను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో కళాకారులు ముక్కపల్లి శ్రీనివాస్, మహిపాల్, గోపి నరేష్, శంకర్, యాదగిరి, గణేష్, భిక్షపతి తదితరులు ఉన్నారు.


వైద్యశిబిరాలతో ప్రజల్లో చైతన్యం



దౌల్తాబాద్ : దొమ్మాటలో నిర్వహిస్తున్న వైద్యశిబిరం

దుబ్బాక,నమస్తే తెలంగాణ : ధర్మాజీపేటలో గురువారం రామక్కపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. అసాంక్రమిక వ్యాధుల సమగ్ర ఆరోగ్యపరీక్షలు(ఎన్‌సీడీ) క్యాంపు ద్వారా 126 మందికి ఆరోగ్య పరీక్షలు జరిపారు. ఇందులో ఐదుగురిని మెరుగైన వైద్యం కోసం రామక్కపేట పీహెచ్‌సీకి పంపించారు. కార్యక్రమంలో ధర్మాజీపేట ఏఎన్‌ఎం ఆస లక్ష్మి, ఏఎన్‌ఎంలు పద్మ, పుష్ప, నర్సవ్వ పాల్గొన్నారు.

దౌల్తాబాద్ : 30 ఏళ్లు దాటిన వారిలో క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధుల లక్షణాలు గుర్తించేందుకు గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి రమాదేవి తెలిపారు. దొమ్మాట, ఇందుప్రియాల్ గ్రామాల్లో వైద్యాశిబిరాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



దుబ్బాక : ధర్మాజీపేటలో వైద్యశిబిరం

చేగుంట శ్రీక్రిష్ణవేణిపాఠశాల,రెడ్‌క్రాస్ సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిభిరంలో 122మంది పరీక్షలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ లింగమూర్తి, రెడ్‌క్రాస్ డైరెక్టర్ మల్లారెడ్డి, సర్పంచ్ జోగు కిష్టయ్య తెలిపారు. కాగా, ఉప్పర్‌పల్లిలో పుష్పగిరి కంటి దవాఖాన రోటరీ క్లబ్ మేడ్చెల్ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరంలో 122మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. వైద్యులు రమేశ్, నాగరాజు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 54మందికి కంటి అద్దాలు అవసరమని, 11మందికి శస్త్రచికిత్సల అవసరం ఉన్నందున్న వారిని హైదరాబాద్ దవాఖానకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రోగామ్ చైర్మన్ వంగ శ్రీధర్, జోగు స్వామి పాల్గొన్నారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన ఏఎంసీ చైర్మన్లు



జలసౌధలో మంత్రి హరీశ్‌రావును కలిసిన ఎమ్మెల్యే సోలిపేట, ఏఎంసీ చైర్మన్లు

మిరుదొడ్డి : భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును, శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డిలను గురువారం హైదరాబాద్‌లోని జలసౌధలో మిరుదొడ్డి, తొగుట, చేగుంట మండలాలకు చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీల చైర్మనులు నంట బాపురెడ్డి, బక్క కనుకయ్య, గడ్డమీది సుజాత రఘుపతి, టీఆర్‌ఎస్ దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ కలిశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావుకు పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిరుదొడ్డిలో అసంపూర్తిగా ఉన్న మార్కెట్ గోదాం నిర్మాణానికి, గోదాం ఆవరణలో పూర్తి స్థాయిలో సీసీ వేయడానికి నిధులు మంజూరు చేయాలని మిరుదొడ్డి ఏఎంసీ చైర్మన్ మంత్రి హరీశ్‌రావుకు విజ్ఞప్తి చేశారు.

పిల్లల్ని బడికి పంపాలి



పోషకులు సూచనలు చేస్తున్న హెచ్‌ఎం

మిరుదొడ్డి : తల్లిందండ్రులు తమ పిల్లలను సక్రమంగా బడికి పంపించాలని జంగపల్లి జడ్పీ పాఠశాల హెచ్‌ఎం యాదగిరి కోరారు. గురువారం పాఠశాలలో పోషకులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పాఠశాలలో చెప్పిన పాఠ్యంశాలను ఇంటి వద్ద విద్యార్థులు చదివే విధంగా చూడాలని కోరారు. ఉపాధ్యాయులతో పాటు పోషకులు సక్రమమైన సూచనలు విద్యార్థులకు చేయాలన్నారు. సమావేశంలో పోషకులు పాల్గొన్నారు.

రామక్కపేటలో క్షేత్రస్థాయి సమీక్ష



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న జడ్పీటీసీ

దుబ్బాక,నమస్తే తెలంగాణ : రామక్కపేటలో గురువారం జడ్పీటీసీ సభ్యురాలు ఏల్పుల గౌతమీమహేశ్, ఎంపీడీవో లక్ష్మణరావు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు సమస్యలను తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా పలు చోట్ల నీరు సరఫరా కావడంలేదని చెప్పడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. ఆనంతరం రామక్కపేటలో తెలంగాణ ఎస్సీ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారితో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వ వసతులను సద్వినియోగపరచుకుని విద్యార్థులు చదువుల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్, ప్రిన్సిపాల్ తిరుపతి నాయక్ తదితరులు ఉన్నారు.

సంచార పశువైద్య సేవలు భేష్

- 1962 కు సమాచారం అందిన 30 నిమిషాల్లోనే పశు వైద్య బృందం
- వాహనంలోనే అన్ని రకాల మందులు
- దొడ్ల వద్దనే పశువులకు వైద్యం అందడంతో ఆనందంలో రైతన్నలు
- సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యే సోలిపేటకు కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజలు



మిరుదొడ్డి : పశువులకు ఎలాంటి వ్యాధులు రాకుండా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. పశువులకు వ్యాధులు సంభవిస్తే వెంటనే ఎక్కడ పశువులు ఉంటే అక్కడికి వెళ్లి వైద్య సేవలు అందిస్తూ రైతుల కళ్లలో సంతోషాన్ని నింపుతున్న సంచార పశు వైద్యశాలపై అందిస్తున్న ప్రత్యేక కథనం...

టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన అనతి కాలంలోనే రైతుల అభివృద్ధి కొరకు పలు సంస్కరణలు చేపట్టింది. పశువులకు వైద్య సేవలు అందించాలనే సంకల్పతోనే సంచార వైద్యశాల సేవలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రైతులు 1962 ఉచిత కాల్ సెంటర్‌కు ఫోన్ చేసిన వెంటనే 30 నిమిషాల్లో సంచార వైద్యశాల వాహనం చేరుకొని వైద్య సేవలను పశు వైద్యాధికారులు అందిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకతో పాటు మిరుదొడ్డి, తొగుట, దౌల్తాబాద్, రాయపోల్, చేగుంట నార్సింగ్ మండలాల్లోని సుమారు రెండు వంద గ్రామాల్లో సంచార పశు వైద్యశాల వాహనం ద్వారా వైద్య సేవలను వైద్యులు పశువులకు అందిస్తున్నారు.

సంచార వైద్యంలో అన్ని రకాల మందులు

వివిధ రకాల వ్యాధుల బారినపడిన పశువులకు వ్యాధి నిర్ధాణ చేసేందుకు సంచార వైద్యశాల వాహనంలోనే మైక్రోస్కోప్ పరికరంతో పాటు, బెడ్‌పై ఉంచి వైద్యం అందించే సదుపాయం ఉంది. వ్యాధుల నిర్ధారణకు మూత్రం, రక్తం నమూనాల ను సేకరించి మైక్రోస్కోప్ ద్వారా పరీక్షలు నిర్వహించిన అనంతరం వ్యాధులను గుర్తిస్తారు. తీవ్రమైన వ్యాధితో బాధ పడుతూ పశు వైద్యశాలకు నడువలేని స్థితిలో ఉన్న పశువులకు సంచార వైద్యశాల వాహనం ద్వారా వైద్య సేవలపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సంభవించే వ్యాధులు

పశువులకు(ఆవులకు, ఎడ్లకు, బర్రెలకు, దున్నపోతులకు) గొంతు వాపు, జబ్బ వాపు, గాలి కుంటూ వ్యాధి, మూతి పుండ్ల వ్యాధులు సంభవిస్తాయి. గొర్రె, మేకలకు చిటుకుడు వ్యాధి, నల్ల మబ్బు (టీపీఆర్) వ్యాధి, గాలి కుంటు వ్యాధి, గాలి పుండ్ల వ్యాధి, మంకురు (పిచ్చి) వ్యాధి, నీలి నాలుక వ్యాధి, అమ్మ తల్లి వ్యాధులు సంభవిస్తాయి. పశులకు, గొర్రె మేకలకు వచ్చే వ్యాధులను వెను వెంటనే నయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంచార వైద్యశాల 1962 వాహనంలో అన్ని రకాల ఔషదా(మందు) లను అందు బాటులో ఉం చి రైతుల పశువుల దొడ్ల వద్దకు పంపించి వైద్య సేవలు అందిస్తుంది. సంచార వైద్య సేవలు గతంలో ఎప్పుడూ చూడలేదని అన్న దాతలు, గొల్ల కురుమ యాదవులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా పంపిణీలో నిర్లక్ష్యం వద్దు..

■ డీఎస్‌వో వెంకటేశ్వర్లు ■ దుబ్బాకలో బియ్యం స్టాక్ పాయింట్ ప్రారంభం


దుబ్బాకలో రేషన్‌దుకాణాన్ని సందర్శించిన డీఎస్‌వో వెంకటేశ్వర్లు

దుబ్బాక, నమస్తే తెలంగాణ : ప్రభుత్వ గోదాంలను సద్వినియోగపర్చుకునేందుకు మార్కెట్ యార్డుల్లో బియ్యం స్టాక్ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్‌వో వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం దుబ్బాక మార్కెట్ యార్డులో బియ్యం స్టాక్ పాయింట్‌ను డీఎస్‌వో వెంకటేశ్వర్లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుబ్బాకలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లలో బియ్యంగా మార్చిన అనంతరం సిద్దిపేట, సనత్‌నగర్, అక్కారం ప్రాంతాలకు తరలించేవారని చెప్పారు. అక్కడి నుంచి తిరిగి సివిల్‌సప్లై ఆధ్వర్యంలో రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు బియ్యం పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం ఉండేదన్నారు. ఇకపై ఈ ప్రాంతంలో పండించిన ధాన్యం ఇక్కడినే ప్రజలకు పంపిణీ చేసేందుకు మార్కెట్ యార్డులో బియ్యం పాయింట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దుబ్బాక మార్కెట్ యార్డులోని 2 గోదాంల్లో 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేసుకుని అవకాశం ఉందన్నారు. దుబ్బాకలో బియ్యం పాయింట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో యేడాదికి రూ.కోటి ప్రభుత్వానికి ఆదా అవుతుందన్నారు. జిల్లాలో ఈ సీజన్‌లో రైతుల నుంచి 94 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఇందులో 63 వేల టన్నుల ధాన్యం ప్రభుత్వ గోదాంల్లో నిల్వ చేశామన్నారు. మిగిలిన ధాన్యం కూడా నిల్వ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

రేషన్ బియ్యం విక్రయిస్తే జైలుశిక్ష...

రేషన్ బియ్యాన్ని ప్రైవేట్ మార్కెట్‌లో విక్రయిస్తే జైలుశిక్ష తప్పదని డీఎస్‌వో హెచ్చరించారు. దుబ్బాకలో పలు రేషన్ దుకాణాలను డీఎస్‌వో సందర్శించారు. లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. జిల్లాలో అన్ని రేషన్ దుకాణాల్లో ఈ పాస్ విధానంతో బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. దుబ్బాకలో రేషన్ దుకాణలపై ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. డీలర్లు సమయపాలన పాటించకున్నా, అక్రమంగా సరుకులు విక్రయించినా చట్టపరమైన చర్యలు తప్పవనిఆయన హెచ్చరించారు. ప్రతి నెలలో 1 నుంచి 15 తేదీవరకు రేషన్ దుకాణాల్లో సరుకులు పపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. సంక్రాంతి సందర్భంగా 13వ తేదీ వరకు పంపిణీ చేయాలని సూచించామన్నారు. కార్యక్రమంలో డీఎం రవీందర్, రైస్‌మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.చంద్రశేఖర్, కార్యదర్శి బుచ్చన్న, శివరాం, తాలుక ఉపాధ్యక్షుడు చింత రాజు, ఏఎంసీ చైర్మన్ ఎల్లారెడ్డి, వైస్ చైర్మన్ నారాగౌడ్, రైస్‌మిల్లర్ల నాయకులు నల్లా శ్రీనివాస్, ఆంజనేయులు, కృష్ణమూర్తి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

కట్టెల పొయ్యిలు ఉండొద్దు..

మిరుదొడ్డి : గ్రామాల్లో ప్రజలు కట్టెల పొయ్యిపై వంటలు చేయొద్దనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి ఇంటికి గ్యాస్ సిలిండర్‌ను సబ్సిడీపై సరఫరా చేస్తుందని డీఎస్‌వో వెంకటేశ్వర్లు అన్నారు. మిరుదొడ్డిలోని ఇండెన్ గ్యాస్ గోదాం సందర్శించి గ్యాస్ సిలిండర్లు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్‌వో మాట్లాడుతూ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరగాలని ఆదేశించారు.

ప్రతినెలా 15లోగా రేషన్ బియ్యం..

గజ్వేల్ రూరల్: ప్రజాపంపిణీ వ్యవస్థకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని డీఎస్‌వో అన్నారు. మండలంలోని పిడిచెడ్‌లో రేషన్ బియ్యం పంపిణీని ఆకస్మికంగా పరిశీలించారు. బియ్యం పంపిణీని 15వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం ఎక్కువ ధరకు కొనుగోలు చేసి పేద ప్రజలకు రూ.1కిలో బియ్యాన్ని అందిస్తుందని, వాటిని తిరిగి విక్రయిస్తే దోషులవుతారన్నారు. వారికి జైలు శిక్ష తప్పదన్నారు.


గజ్వేల్ రూరల్ : పిడిచెడ్ రేషన్ దుకాణంలో బియ్యం పంపిణీని పరిశీలిస్తున్న డీఎస్‌వో వెంకటేశ్వర్లు

15 వరకు రేషన్ షాపులు తెరిచే ఉంచాలి

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : రేషన్ బియ్యాన్ని ఈ నెల 15 వరకు అన్ని రేషన్ దుకాణాల్లో సరఫరా చేయాలని డీఎస్‌వో సూచించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 681 షాపులకు గాను 660 షాపుల్లో బియ్యాన్ని దిగుమతి చేశామని, మిగతా షాపుల్లోకి రేపటిలోగా దిగుమతి చేస్తామన్నారు. సంక్రాంతి పండుగ దృష్టిలో ఉంచుకొని బియ్యం సరఫరా చేయాలన్నారు.

పోలీసు శాఖకు మంచి పేరు తేవాలి

■ సిద్దిపేట పోలీసు కమిషనర్ శివకుమార్


పదోన్నతి పొందిన ఏఎస్‌ఐతో సీపీ శివకుమార్

సిద్దిపేట టౌన్ : పదోన్నతి బాధ్యత పెంచుతుందని సిద్దిపేట పోలీసు కమిషనర్ శివకుమార్ అన్నారు. సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలోని బెజ్జంకి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఎంఏ బాకి అనే హెడ్‌కానిస్టేబుల్ అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు గురువారం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో సీపీ శివకుమార్.. బాకికి స్టార్ గుర్తును అమర్చారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ.. పదోన్నతితో వచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పోలీసుశాఖకు మంచి పేరు తేవాలని సూచించారు. పోలీసుగా ప్రజల సమస్యలు తీర్చాలని సూచించారు. కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సీఐ సైదులు, బెజ్జంకి ఎస్‌ఐ అభిలాష్ పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలు, అవార్డులు


ప్రశంసాపత్రాలు, అవార్డులు అందుకున్న పోలీసు సిబ్బందితో డైరెక్టర్ అకున్ సబర్వాల్

సిద్దిపేట అర్బన్ : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికి ప్రభుత్వం తగిన గుర్తింపు ఇస్తుంది. ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ జిల్లా పోలీసులను అభినందించారు. హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టర్ కార్యాలయంలో గుడుంబ రహిత సిద్దిపేటగా తీర్చిదిద్దడంలో ఉత్తమ సేవలందించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. 2017లో సిద్దిపేట జిల్లాలోని చేర్యాల, హుస్నాబాద్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్లు పరిధిలో వివిధ గ్రామాలు, తండాల్లో విస్తృతంగా దాడులు జరిపి ప్రజల్లో చైతన్యం కల్పించి గడుంబా రహిత సిద్దిపేటగా తీర్చిదిద్దడంలో ఉత్తమ ప్రతిభకనపర్చిన ముగ్గురికి అవార్డులు దక్కాయి. వీరిలో జిల్లా టాస్క్‌ఫోర్సు ఎస్‌ఐ మాధవరెడ్డి, హుస్నాబాద్ హెడ్ కానిస్టేబుల్ ముకుందరెడ్డి, చేర్యాల కానిస్టేబుల్ విష్ణువర్ధన్‌రెడ్డిలు ఉన్నారని జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు.

స్వర్ణ భారత్ ట్రస్టు ఆధ్వర్యంలో...

వృత్తి విద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ

- భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు



కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : నిరుద్యోగులకు వృత్తి విద్యాకోర్సుల్లో శిక్షణ ఇవ్వడానికి స్వర్ణభారత్ ట్రస్టు హైదరాబాద్‌లో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో శిక్షణకు వచ్చే అభ్యర్థులు ఈ నెల 10లోపు సిద్దిపేటలోని తన నివాసంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. శిక్షణా సమయంలో ఉచిత బోధన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. 12 రకాల వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇస్తారని చెప్పారు. టైలరింగ్‌కు 5 రోజులు, డ్రెస్ మేకింగ్ 45 రో జులు, బ్యూటీ పార్లర్ కోర్సు 45, కంప్యూటర్ ట్రైనింగ్ 90 రోజులు, ప్లంబింగ్ 90 రోజులు, ఎలక్ట్రికల్ అండ్ హౌస్ వైరింగ్ 90, ఎయిర్ కండిషనర్ అండ్ రిఫ్రిజిరేటర్ల మెకానిక్ 90 రోజులు, ఫోర్ వీలర్ మెకానిక్ 90 రోజుల, మ్యాన్ ప్యాక్చరింగ్ అసిస్టెన్సీ (ఫార్మా పాఠశాల) 90 రోజులు, సీసీ టీవీ శిక్షణ 90 రోజులు, ఆప్టికల్ ఫైబర్ కమ్యూనికేషన్స్ 90 రోజులు, హెవీ వెహికల్ డ్రైవింగ్ 40 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు.

మంత్రి హరీశ్‌రావు, పద్మాదేవేందర్‌రెడ్డిలను కలిసిన

స్త్రీ, శిశుసంక్షేమ శాఖ ఆర్గనైజర్ విజయ



సిద్దిపేట అర్బన్ : రాష్ట్ర భారీ నీటి పారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డిలను మినిస్టర్స్ క్వార్టర్స్‌లో గురువారం సిద్దిపేట, జనగామ జిల్లాల మహిళా శిశుసంక్షేమ శాఖ ఆర్గనైజర్ బూర విజయ, మల్లేశం దంపతులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం దేశం గర్వించ దగ్గ స్థాయిలో పని చేస్తుందన్నారు. కేసీఆర్ పరిపాలనపై ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.


పద్మాదేవేందర్‌రెడ్డితో..

NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

Continue From Dec 30th (2017)

24) (A): Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast, mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex, lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true, but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes, diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere
4) Both 1 &2

29) Select the correct option

I	II
a) Synapsis	1) Anaphase-II
b) Synthesis of RNA and protein	2) Zygotene
c) Action of enzyme recombinase	3) G2 – phase
d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
	5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5
3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms
4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH_3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H_2S & CO_2 to form carbohydrates, water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO_2 into organic acid in night and releasing Co_2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure

A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O2 & CO2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	2) Allergic reactions
c) Neutrophils	3) Responsible for immune response
d) Lymphocytes	4) Phagocytic cells
e) Monocytes	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II , and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
	q) Carries oxygenated blood from lungs
b) Inferior Vena Cava	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
c) Pulmonary Artery	
d) Pulmonary Vein	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

42) Match the columns

Column I	Column II
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosuria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood


A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation , that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc
4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber , the potential on the inner side of plasma membrane would change
1) First negative , then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative , then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin.

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3

ఉదా: A = {1, 2, 3, 4}, n = 3

A ఉపసమితుల సంఖ్య ={Ø, {1}, {2}, {3}, {1, 2}, {2, 3}, {1, 3}, {1, 2, 3}}

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1 = 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = $2^n-2 = 2^3-2 = 6$

8. ఘాత సమితి

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

ఉదా:

A = {1, 2}

ఉపసమితుల సంఖ్య ={Ø , {1}, {2},{1, 2}}

P(A) = {Ø, {1}, {2}, {1, 2},

గమనిక: n(A) = x అయితే [n(P(A))] = 2^x

ఉదా:

n(A) = 2 అయితే [n(P(A))] = 2^2 = 4

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

తుల్యసమితులు అన్ని సమ సమితులేనా?

జీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571



సమితులు-సంబంధాలు

- సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి

సునిర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

ఉదా:

A= {2, 4, 6, 8}
K= {a, e, i, o, u}
R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. **కింది వాటిలో ఏది సమితి?**
ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు
బి. కొన్ని వాస్తవ సంఖ్యలు
సి. ఇండియాలోని అందమైన యువకులు
డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)

1. **జాబితా రూపం/రోస్టర్ రూపం**

- సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.
A= {a, e, i, o, u} – జాబితా రూపం/ రోస్టర్ రూపం
N = {1, 2, 3, 4, ...} – జాబితా రూపం

2. **లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం**

- సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:

A= {a, e, i, o, u} – జాబితా రూపం
A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం
N = {1, 2, 3, 4, ...}
N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:

- ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ∉ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: X ={1,2,3,4,5}

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా 3εX గా రాస్తాం.
3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా 6∉X గా రాస్తాం.

సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)

1. **పరిమిత సమితి**

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?
ఎ. A= {x/xεZ, x^2 < 30}



బి. K= {x/xεR, x^2 =1}
సి. R= {x/xεN, x+1=2}
డి. పైవన్నీ

సమాధానం: డి

2. **అపరిమిత సమితి**

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:

N ={1,2,3,4, ...}
Z = {.......-3, -2, -1, 0, 1, 2, 3, ...}
W = {0, 1, 2, 3, ...}

3. **శూన్య సమితి**

- మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని Ø, { } లతో సూచిస్తారు.

ఉదా:

1. **కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?**
ఎ. {Ø} బి. {0} సి. Ø డి. పైవన్నీ
2. **కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?**
ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}
బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}
సి. R= {x/x εN, x+2=2}
డి. పైవన్నీ

సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. **ఏక మూలక సమితి**

- ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.
ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}
బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {0}
సి. R= {x/x εN, x^2=4}
డి. పైవన్నీ

సమాధానం:డి

2. **విశ్వసమితి**

- ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదా: μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}
A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. **సమ సమితులు**

- A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, B లను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

ఉదా-1:

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}
B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}
C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ

- జాబితారూపం A = {f, o, l, w}
- జాబితారూపం B = {w, o, l, f}
- జాబితారూపం C = {f,o,w,l}

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా-2:

E = {a, e, i, o, u}
F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

వివరణ

E = {a, e, i, o, u}, F = {a, e, i, o, u}
E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4} అయితే n(A) =4

1. K = {1, 2, 2, 3, 3, 4} అయితే n(A) =?
సమాధానం: K = {1, 2, 3, 4} = n(A) =4
2. R= {x/x ε mathematics} అయితే n(A) =8

ప్రశ్నలు

1. n(Ø) =
ఎ. 0 బి. 1 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

2. V= {X/X εQ, 0<X<2} అయితే n(V) =?

సమాధానం: n(V) = ∞

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు

1. B = {X/X εN, X+4 = 2} అయితే n(B) =
ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: బి

వివరణ

x+4 = 4 N = {1, 2, 3, ...}
0+4 = 4 but 0∉N
n(B) = 0

2. C = {X/X εW, X+4 = 4} అయితే n(C) =
ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

వివరణ

x+4 = 4
0+4 = 4 so that 0εN
w = {0, 1, 2, 3 ....}
n(c) = 1

3. F = {X/X εIR, X2 = 1} అయితే n(F) =
ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

సమాధానం: బి

వివరణ

F = {x/x εIR, x2 = 1} – లాక్షణిక రూపం
1εIR , 12 = 1 ; -1εIR, (-1)2 = 1
F = {1, -1}
n(F) = 2

4. **తుల్య సమితులు**

- A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.
- అంటే A, B ల మధ్య అన్వేక సాదృశ్యం ఉండాలి.
- A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<——->B లేదా (A~B) తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4}, B = {a,b,c,d} అయితే n(A)=4, n(B) = 4

- n(A)= n(B)
- కావున A, Bలు తుల్య సమితులు.
A<——->B

గమనిక:

- సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. **ఉప సమితి**

- B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- దీనిని గుర్తు పరంగా B⊂A

ఉదా:

1. A = {1, 2, 3, 4,5, 6}, B = {2, 4, 6}
B⊂A అవుతుంది.
2. B = {2, 4, 6}, B = {2, 4, 6}
B⊂A

గమనిక:

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.
A⊂A (పరావర్తన ధర్మం)
2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. **క్రమోప సమితి**

- B⊂A, B≠A అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:

A = {1, 2, 3, 4,5, 6}, B = {1, 3, 5}
B⊂A, B≠A

7. **ఉన్నత సమితి**

- B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా A⊃B అని రాస్తారు.

ఉదా:

1. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3}
B⊃A, B≠A
B, Aకు క్రమోప సమితి.
A, Bకు ఉన్నత సమితి. A⊃B
2. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3, 4}
B⊂A, B=A
B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:

1. A⊂B, B⊂A అయితే A=B అవుతుంది. దీనినే ప్రతిసౌష్టవ ధర్మం అంటారు.
2. A⊂B, B⊂C అయితే A⊂C అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.
3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య =2^n
ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య = 2^n-1
iii. క్రమోప సమితుల సంఖ్య = 2^n-1
iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = 2^n-2

సిద్దిపేట
ntnews.com ntsiddipet.com

ఇంటర్ ఫలితాల్లో ముందంజలో ఉండాలి..


చేర్యాల ప్రభుత్వ కళాశాల క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఐఈవో నర్సింలు

సిద్దిపేట రూరల్ : ఇంటర్ పరీక్ష ఫలితాల్లో జిల్లాను ముందంజలో ఉంచాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నర్సింలు పేర్కొన్నారు. గురువారం డీఐఈవో కార్యాలయంలో చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్షిక పరీక్షలకు రెండు నెలల సమయం ఉన్నందునా.. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి శిక్షణ ఇవ్వాలని అధ్యాపకులకు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్


సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చైర్మన్ పురేందర్

నంగునూరు : సిద్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగు పురేందర్.. గురువారం సీఎం కేసీఆర్‌ను హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్, నేతలు

చిన్నకోడూరు : మండలకేంద్రం చిన్నకోడూరులోని ఎల్లమ్మ ఆలయం ఆవరణలో ఎమ్మార్పీఎస్ వాల్‌పోస్టర్‌ను గురువారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుర్రాల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 6, 7తేదీల్లో నాగార్జునసాగర్‌లో ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. శిక్షణకు మండలంలోని మాదిగలు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి శివరాజు, రాజేందర్, పర్శరాములు, వినోద్, శంకర్, చంద్రయ్య ఉన్నారు.

భూములిచ్చిన రైతులు చరిత్రలో నిలిచిపోతారు

టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ


చంద్లాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నేతలు

చిన్నకోడూరు : సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి భూములిచ్చిన రైతులు చరిత్ర లో నిలిచిపోతారని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ అన్నారు. మండలంలోని చంద్లాపూర్‌లో గంగాపూర్ సొసైటీ చైర్మన్ మూర్తి బాల్‌రెడ్డితో కలిసి గురువారం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా రాధాకృష్ణశర్మ మాట్లాడుతూ.. రంగనాయకసాగర్ రిజర్వాయర్ నిర్మాణానికి ఎక్కువ శాతం భూములను చంద్లాపూర్ గ్రామ రైతులు కోల్పోయారని తెలిపారు. మంత్రి హరీశ్‌రావు చొరవతో గ్రామాన్ని మెగా కంపెనీ దత్తత తీసుకుందన్నారు. ఈ క్రమంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు కంపెనీ చేపట్టిందన్నారు. ఇప్పటికే శ్రీరంగనాయకస్వామి దేవాలయం పైన ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. గ్రామంలో ఎక్కడ మట్టి రోడ్డు కనబడకుండా సీసీ రోడ్డు వేయాలని మెగా కంపెనీ ప్రతినిధులకు మంత్రి హరీశ్‌రావు సూచించారన్నారు. మంత్రి చొరువతో రూ. 20కోట్లతో నిర్మించిన 132 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను త్వరలో మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ ప్రాంతంలో నిర్మిస్తున్న జలాశయానికి గ్రామస్తుల కోరిక మేరకు రంగనాయకసాగర్‌గా నామకరణం చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. భూనిర్వాసితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సందిల్ల మంగవ్వ భద్రయ్య, ఎంపీటీసీ అరుణ చంద్రమౌళిగౌడ్, టీఆర్ఎస్ నాయకులు వెంకట్‌గౌడ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ సారయ్య


ఫంక్షన్ హాల్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

నంగునూరు : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్యలు అన్నారు. గురువారం మండలంలోని కొండంరాజుపల్లిలో సామూహిక ఫంక్షన్ హాల్, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రూ.50లక్షలతో ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. మంత్రి హరీశ్‌రావు సహకారంతో నిధులు మంజూరయ్యాయన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి స్థలం ఇచ్చిన సిల్వని సత్తయ్య, గుండెకారి నాగయ్యను అభినందించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ పాలెపు నర్సింలుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు ఎడ్ల సోంరెడ్డి, రమేశ్‌గౌడ్, రైతు సంఘం మండల అధ్యక్షుడు కిష్టారెడ్డి, సర్పంచ్ తుంగ కనకయ్య, మాజీ సర్పంచ్ మాధవరెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, శ్రీనివాస్, నేతలు మ్యాక కనకయ్య, నారోజు బ్రహ్మాచారి, బండి తిరుపతి, గూళ్ల సత్తయ్య, వెంకట్‌రెడ్డి, చంద్రం, నర్సింహాచారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిట్టి దేవేందర్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు..


ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న దళిత నేత కనకరాజు

సిద్దిపేట టౌన్ : డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక కొందరు కులం పేరు అడ్డుపెట్టుకుని ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారని దళిత నేత జువ్వన్న కనకరాజు ఆరోపించారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో దళిత సంఘం నాయకులు మహేందర్, ప్రసాద్, కిట్టు, కుమార్, ధర్మానందం, రవి, శివకుమార్‌లు విలేకరులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా కనకరాజు మాట్లాడుతూ.. ఇటీవల కొండపాకలో జరిగిన సంఘటనలో దళిత కులానికి చెందిన ఇద్దరు కావాలనే దేవేందర్‌రెడ్డిపై అసభ్య పదజాలం ఉపయోగించారన్నారు. కులం పేరుతో దూషించే నైజం దేవేందర్‌రెడ్డిది కాదని, ఏ కష్టం వచ్చినా పెద్దన్నలా ఉండే ఆయనపై కొందరు కావాలనే ఆరోపణలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దంపతులిద్దరూ ప్రజాసేవలో ముందుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవేందర్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేయడం మంచిది కాదని హితవు పలికారు.

పని చేస్తే.. పదవులు వస్తాయి

ఎంపీపీ మాణిక్యరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్



చిన్నకోడూరు : మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గంగాపూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్ చురుకైన పాత్ర పోషించడం తోనే ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా సీఎం కేసీఆర్ నియమించారని ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోని తన చాంబర్‌లో వైస్ ఎంపీపీ తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి విలేకరులతో మాణిక్యరెడ్డి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో మండలం నుంచి ఎంతో మంది కార్యకర్తలు పాల్గొన్నారని గుర్తు చేశారు. పార్టీ బలోపేతానికి పని చేసిన ప్రతి కార్యకర్తకు పదవులు వాటంతట అవే వస్తాయన్నారు. మండలానికి చెందిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవి రావడం మాకు గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

డిగ్రీ కళాశాలలో శ్రమదానం

సిద్దిపేట రూరల్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్-4 యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు శ్రమదానం చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్ మాట్లాడుతూ.. దేశానికి యువత బలమని, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పి స్తూ మనం పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అనూరాధ ఉన్నారు.

పాలమాకులలో వైభవంగా
గోదారంగనాథస్వామి కల్యాణం

నంగునూరు : ధనుర్మాసం దేవతలకు పరమ పవిత్ర మాసమని పూజారి చిలకమర్రి వెంకటనర్సింహాచార్యులు భక్తులకు ఉపదేశం చేశారు. గురువారం పాలమాకులలోని వేంకటేశ్వరాలయంలో గోదారంగనాథస్వామి కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. సిద్దిపేట వికాస తరంగిణి ఆధ్వర్యంలో గ్రామంలో స్వామివారిని ఊరేగించి భజనలు, పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు


నంగునూరు : వెంకటాపూర్‌లో వైద్యశిబిరం..

నంగునూరు : గ్రామస్తులకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రాజగోపాల్‌పేట పీహెచ్‌సీ వైద్యులు వెంకటాపూర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు గ్రామస్తులకు క్యాన్సర్, మధుమేహం, గుండె, పక్షవాత తదితర వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లంకి గీతావెంకట్‌రెడ్డి, ఎంఈవో దేశిరెడ్డి, ఎంపీటీసీ మంజుల సంతోష్‌రెడ్డి, హెచ్ఈవో శ్రీనివాస్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

జక్కాపూర్‌లో హెల్త్‌క్యాంపు

చిన్నకోడూరు : మండలంలోని జక్కాపూర్‌లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ క్యాంపులో బీపీ, షుగర్ వైద్యపరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోడి దేవేందర్ మాట్లాడుతూ.. గ్రామంలో నిర్వహిస్తున్న క్యాంపు రెండు రోజులు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి సుందర్, టీఆర్ఎస్ నేత అధ్యక్షుడు కనకాంబ్రం, వార్డు సభ్యులు ఆంజనేయులు, రామస్వామి, వైద్య సిబ్బంది రాజేందర్, లక్ష్మారెడ్డి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


చిన్నకోడూరు : జక్కాపూర్‌లో మందుల పంపిణీ

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్లను కలిసిన నాయకులు

చిన్నకోడూరు : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను స్వంత ఊరు గంగాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు గురువారం హైదరాబాద్‌లో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొండి మల్లారెడ్డి, గుండెల్లి వేణు, షాదుల్లా, రామస్వామిలు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా తమ గ్రామానికి చెందిన విద్యార్థి ఉద్యమ నాయకుడు ఎర్రోళ్ల శ్రీనివాస్ ఎన్నికకావడం తమకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్, ఆంజనేయులు, నర్సింహారెడ్డి, తిరుపతిరెడ్డి, మహేందర్‌రెడ్డి, కిషన్, బాబు, ప్రశాంత్, అనిల్‌రెడ్డి, భాను, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.


సిద్దిపేట అర్బన్ : ఎర్రోళ్ల శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ముత్యాల కనకయ్య


చిన్నకోడూరు : ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో గంగాపూర్ యువకులు

సిద్దిపేట అర్బన్ : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను మండలంలోని రంగధాంపల్లి మాజీ సర్పంచ్, టీఆర్ఎస్ నాయకులు ముత్యాల కనకయ్య, గిరియాదవ్ తదితరులు హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

రైతన్నల సంక్షేమానికే సాగుకు 24 గంటల కరెంట్

జగదేవ్‌పూర్ : ఇచ్చిన మాటకు కట్టుబడి రైతన్నలకు అండగా నిలిచేందుకు గాను సీఎం కేసీఆర్ సాగుకు అవసరమైన 24గంటల ఉచిత కరెంటును అమలు చేయడంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండా రంగారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడక ముందు సాగుకు 7గంటల కరెంట్ ఇవ్వలేక పవర్ హాలిడేలు పెట్టింది కిరణ్ కుమార్‌రెడ్డి ప్రభుత్వంలోనే అని కాంగ్రెస్ నాయకులు గుర్తించాలన్నారు. ఉద్యమంలో రైతన్నల బాధలు కళ్లారా చూసిన సీఎం కేసీఆర్ రాష్ట్రంలో రైతన్నల బతుకులు మారుతాయని వారికి అన్ని విధాల అండగా ఉంటామని ఇచ్చిన హామీ మేరకు సీఎం కేసీఆర్ నిరంతర కృషి, విద్యుత్ అధికారుల కఠోర శ్రమ వల్ల చీకట్లలో ఉన్న రాష్ట్రం నిరంతరం వెలుగులు విరజిమ్మేలా ఆవిర్భవించిందన్నారు. సాగుకు 24గంటల కరెంటుతో పాటు గతంలోనే పరిశ్రమలుకు కోతలు లేని నాణ్యమైన కరెంట్‌ను అందించిన ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వందే అని తెలుసుకోవాలని విమర్శించారు. గత ప్రభుత్వాల హయాంలో సాధ్యం కావు అన్న ప్రతి హామీని సీఎం అమలు చేసి చూపిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం రైతన్నల కోసం చేపడుతున్న పథకాలను చూసి ప్రజల్లో ఇక తమ మనుగడ కష్టమే అని భావించిన ప్రతిపక్షాలు ప్రభుత్వంపై పనిగట్టుకొని అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకుల పనికి మాలిన విమర్శలను ప్రజలు పట్టించుకునే స్తితిలో లేరని, ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకులు చవకబారు మాటలు మానుకోవాలని హితవు పలికారు. లేని పక్షంలో ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్, వైస్ ఎంపీపీ వెంకటయ్య, టీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కనకయ్య, యువజన విభాగం నాయకులు నవతోశ్‌రెడ్డి, చంద్రం, నాయకులు శ్రీను, అమరరాము, క్రిష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండా రంగారెడ్డి

సావిత్రిబాయి పూలే అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు


నరేందర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గజ్వేల్‌టౌన్ : సావిత్రిబాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన 187వ జయంతి ఉత్సవాల్లో భాగంగా పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. హన్మకొండలోని అంబేద్కర్ భవనంలో జరిగిన కార్యక్రమంలో గజ్వేల్ మండలం కొడకండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు నరేందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. సావిత్రి బాయి పూలే అవార్డును అందుకోవడం పై సంతోషం వ్యక్తం చేశారు. విద్యారంగ అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం


ప్రమాదంలో కాలిపోయిన ఇంట్లోని సామగ్రి

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ మండల పరిధిలోని దిలాల్‌పూర్ గ్రామంలో ఉదయం ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి ఇళ్లు ధ్వంసమైంది. దిలాల్‌పూర్ గ్రామానికి చెందిన మద్ది కిష్టారెడ్డి ఇంట్లో ఉదయం ప్రమాదవశాత్తు వంట గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో ఒక్కసారి ఇళ్లంతా మంటలు అలుముకున్నాయి. మంటలు చెలరేగడంతో కుటుంబ సభ్యులంతా ఒక్కసారిగా బయటకు వచ్చేశారు. కాగా, ఇంట్లోని పలు వస్తువులతో పాటు పెంకుటిల్లు కావడంతో ఇళ్లు పూర్తిగా ధ్వంసమైంది. దాదాపు 2లక్షలపై పైగా నష్టం వాటిల్లినట్లు బాధితులు పేర్కొన్నారు. ఈ మేరకు గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

అథ్లెటిక్స్‌లో విద్యార్థుల ప్రతిభ

కొండపాక : సిద్దిపేట జిల్లా స్థాయిలో అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో వేద ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు వివిధ విభాగాల్లో గెలుపొంది బహుమతులు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్ కిరణ్, మేనేజర్ మాధవీలత, పీఈటీలు రమేశ్, కరుణాకర్‌లు తెలిపారు. 5వ తరగతికి చెందిన హర్షిత్‌బాబు అండర్-10బాలుర విభాగంలో మొదటి బహుమతి, 6వ తరగతికి చెందిన యశ్వంత్ రెండో బహుమతి పొందారన్నారు. అండర్ 14విభాగంలో 200మీటర్ల పరుగు పందెంలో 8వ తరగతికి చెందిన సాయిచంద్ రెండో బహుమతి పొందారన్నారు. విజేతలు ఈ నెల ఆఖరులో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు.

అక్రమంగా మట్టి తరలింపు

వర్గల్ : మండల పరిధిలోని నెంటూర్, జబ్బాపూర్ గ్రామాల మధ్య గల ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 114లో అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. గతంలో కూడా ఇదే సర్వే నెంబర్‌లో అక్రమంగా వివిధ ప్రాంతాలను మట్టిని తరలించడంతో ఆ ప్రాంతమంతా గొయ్యిగా మారింది. రెవెన్యూ అధికారులు అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారికి అడ్డుకట్ట వేయాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మంత్రి చేతుల మీదుగా 'యువజన' క్యాలెండర్ ఆవిష్కరణ

జగదేవ్‌పూర్: మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు ఆలేటి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ముద్రించబడిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం హైదరాబాద్‌లో భారీ నీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి, ఫుడ్‌కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. అంతకుముందు జడ్పీటీసీ రామచంద్రం, టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండారంగారెడ్డి పలువురు నేతలతో కలసి ఆయన మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపారు.


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి హరీశ్‌రావు, డిప్యూటీ స్పీకర్

మంత్రిని కలిసిన గంగాపూర్ గ్రామస్తులు

మర్కూక్ : మండలంలోని గంగాపూర్ గ్రామస్తులు గురువారం హైదరాబాద్‌లోని మంత్రి హరీశ్‌రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గంగాపూర్ గ్రామంలోని గత కొన్ని సంవత్సరాల నుంచి హనుమాన్ దేవాలయానికి చెందిన సుమారు నాలుగు ఎకరాల భూమి గ్రామానికి చెందిన కొంత మంది అక్రమంగా కబ్జా చేశారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హనుమాన్ దేవాలయానికి చెందిన భూమిని కాపాడాలని రికార్డుల్లో దేవస్థానం పేరుపై నమోదు చేయాలని మంత్రిని కోరగా వెంటనే మంత్రి స్పందిస్తూ ఆర్డీవో విజయేందర్‌రెడ్డికి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు దేవి రామచంద్రం, గ్రామస్తులు కుషల్ సింగ్, శంకర్‌సింగ్, చిలుక రామచంద్రం, కిషన్‌సింగ్, లచ్చిరాంసింగ్ ఉన్నారు.



గ్రామస్తుల వినతిని పరిశీలిస్తున్న మంత్రి హరీశ్‌రావు

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ దంపతులు

గజ్వేల్‌టౌన్: భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కౌన్సిలర్ కళ్యాణ్‌కర్ స్రవంతిశ్రీనివాస్ దంపతులు కలిశారు. మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు.

తడిపొడి చెత్తను.. విడిగా వేయాలి

గజ్వేల్‌రూరల్: దిలాల్‌పూర్‌లో గురువారం జరిగిన గ్రామసభలో ప్రభుత్వానికి గ్రామస్తులు చప్పట్లతో కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ బండబూదమ్మ నర్సింలు అధ్యక్షతన దిలాల్‌పూర్‌లో జరిగిన గ్రామసభలో గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతుండడంతో ప్రజలంతా సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాగా, ఇటీవలే గ్రామానికి కేటాయించిన బ్యాటరీతో నడిచే చెత్త సేకరణ వాహనం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వాహనం వస్తుందని, ప్రజలు తడిచెత్తను, పొడిచెత్తను వేరు చేసి చెత్త సేకరణ వాహనంలో వేయాలని ప్రజలకు సూచించారు. అలాగే నేటి నుంచి గ్రామంలో ప్రతి ఇంటికీ వాహనం వచ్చి చెత్త సేకరిస్తుందని చెప్పారు. గ్రామంలో సీసీరోడ్లు, మురికి కాల్వల నిర్మాణం తదితర అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కాగా, గ్రామజ్యోతి కమిటీ సభ్యులకు గ్రామజ్యోతి నిర్వహణాధికారి బాపురెడ్డి, బాలులు గ్రామజ్యోతి కమిటీల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఎల్‌ఈడీ విద్యుత్ దీపాల ఏర్పాటుపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. మిషన్‌భగీరథ ద్వారా గ్రామంలో మంచినీటి సమస్య పూర్తిగా తొలగిపోయిందని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు దయాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సంతోష్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


దిలాల్‌పూర్‌లో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన టీఆర్‌ఎస్ నాయకులు


మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్‌ఎస్ నాయకులు

కొండపాక: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను మండల టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ర్యాగల్ల దుర్గయ్య, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెద్దంకుల శ్రీనివాస్‌గౌడ్, టీడీబీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దేవీ రవీందర్, టీఆర్‌ఎస్వీ ప్రధాన కార్యదర్శి నూనెకుమార్ యాదవ్‌లు శ్రీనివాస్‌ను కలుసుకొని హర్షం వ్యక్తం చేశారు.

నాచగిరి పాలకమండలి సమావేశం

వర్గల్ : నాచగిరి దేవస్థాన పాలక మండలి సమావేశం గురువారం ఉదయం సమావేశ మందిరంలో చైర్మన్ కొట్టాల యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఈనెల 13న నిర్వహించిన గోదాదేవి రంగనాయకల కల్యాణోత్సవంతో పాటు రాబోయే బ్రహ్మోత్సవాల ఏర్పాటుపై సభ్యులు సుదీర్ఘ చర్చలు చేపట్టారు. అలాగే నాచగిరి దేవస్థాన ఆదాయం, ఖర్చులు, తదితర అంశాలపై చర్చించారు. నాచగిరికి వచ్చే భక్తుల కోసం ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని తీర్మానించారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఆలయంలో చేపట్టబోయే వివిధ నిర్మాణాలపై కమిటీ సభ్యుల సూచనల మేరకు చర్యలు తీసుకోనున్నట్లు చైర్మన్ కొట్టాల యాదగిరి తెలిపారు. కార్యక్రమంలో ఈవో సుధాకర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు రాములుగౌడ్, చంద్రారెడ్డి, వెంకటేశం గుప్తా, పడిగెరాజు, శ్రీధర్, యాదయ్య, వెంకటేశం, కోఆప్షన్ మెంబర్ కృష్ణామాచార్యులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ధర్మకర్త మండలి చైర్మన్

ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన వైద్య సిబ్బంది

గజ్వేల్‌టౌన్ : మండల పరిధిలోని అహ్మదీపూర్ గ్రామంలో పీహెచ్‌సీ సిబ్బంది 30 సంవత్సరాలు పై బడిన వారికి ఆరోగ్య పరీక్షలను గురువారం నిర్వహించారు. జాతీయ క్యాన్సర్, మధుమేహం, గుండెసంబంధిత వ్యాధులు పక్షవాత నివారణ, నియంత్రణ కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు. రక్తపరీక్షలను నిర్వహించి పలువురికి బీపీ పరీక్షలు చేశారు. వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. శరీరంలో మార్పులు కనిపించిన వెంటనే సంబంధిత వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్వీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచ్ భాగ్యమ్మ, మండల కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాలరమేశ్‌గౌడ్, నాయకులు అంజాగౌడ్, నిజాం, ప్రభాకర్‌లతో పాటు ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

- ముమ్మరంగా సాగుతున్న 'గాలికుంటు వ్యాధి' టీకాలు
- ఈ నెల 13 వరకు కొనసాగనున్న కార్యక్రమాలు
- గాలికుంటుపై చైతన్యం కలిగిస్తున్న పశువైద్యులు

ప్రమాదకరం.. గాలికుంటు వ్యాధి

సిద్దిపేట అర్బన్ : జిల్లాలో గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసే కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్నది. గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారి డా.అంజయ్య డిసెంబర్ 29న ప్రారంభించారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో ఈ టీకాల కార్యక్రమం పశువైద్యులు, సిబ్బంది నేతృత్వంలో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. జిల్లాలో తెల్ల పశువులు, నల్ల పశువులు కలిపి మొత్తం 2,62,118 పశువులు ఉన్నాయి. మొత్తం 61 బృందాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నది. ఇప్పటి వరకు జిల్లాలో 76,932 పశువులకు ఉచితంగా గాలికుంటు టీకాలు వేశారు. ఈ కార్యక్రమం ఈ నెల 13 వరకు కొనసాగుతుంది. మిగతా అన్ని పశువులకు కూడా టీకాలను గడువులోగా వేసేందుకు పశుసంవర్ధక శాఖ అధికారులు, పశువైద్యులు, సిబ్బంది కృషి చేస్తున్నారు. గాలికుంటు వారోత్సవాల సందర్భంగా గాలికుంటు వ్యాధి లక్షణాలు, వ్యాధి సోకే విధానం..చికిత్స..నివారణ తదితర అంశాలపై 'నమస్తే తెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం...

వ్యాధి ఎలా సోకుతుందంటే...

గేదెలు, ఆవులు, ఎద్దులు, గొర్రెలలో ఎక్కువగా గాలికుంటు వ్యాధి సోకుతుంది. మేకలలో అరుదుగా సోకుతుంది. యుక్త వయస్సున్న పశువుల్లో, బలహీనంగా ఉండి, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న పశువుల్లో దేశవాళి పశువుల్లో కంటే సంకర జాతి పశువుల్లో ఎక్కువగా ఈ వ్యాధి సోకుతుంది. ఇది అంటు వ్యాధి. వైరస్ వో, ఏ,సీ, సాట్-1,2,3, ఆసియా-I అండ్ II టైపులు, గొర్రెలు, మేకలలో ''0'' టైపు ఎక్కువగా సోకుతుంది. అనారోగ్యమైన జీవాల గాలి ద్వారా, శ్వాస ద్వారా, ఆరోగ్యమైన జీవాలకు సోకుతుంది. వ్యాధి సోకిన పశువుల పాలు తాగడం వల్ల వాటి పిల్లలకు ఈ వ్యాధి సోకుతుంది. ఈ వ్యాధి సోకడం వల్ల మరణాల శాతం తక్కువైనప్పటికీ, పశువుల్లో ఉత్పాదకశక్తి సామర్థ్యం కుంటు పడుతుంది.



టీకా వేస్తున్న వైద్యుడు

వ్యాధి లక్షణాలు..

జ్వరం 104 -106 ఫారన్‌హీట్ డిగ్రీలు ఉంటుంది. నోటి నుంచి చొంగ కారుతుంది. దగ్గు వస్తుంది. చూడి పశువులు, గొర్రెలు ఈసుకుపోతాయి. గొర్రె పిల్లలు, దూడలు 95 శాతం చనిపోతాయి. వ్యాధి నుంచి కోలుకున్నప్పటికీ గర్భస్రావాలు, వంధత్వం, న్యూమోనియా, పొదుగువాపు, రక్తహీనత, గిట్టల సమస్యలు, పాంటింగ్, వెంట్రుకలు, అధికంగా పెరగడం, మొదలగు దుష్పలితాలు చాలా కాలం ఉండి భాద పెడతాయి. చనిపోయిన జంతువులకు పోస్ట్‌మార్టం చేసి చూస్తే గుండెపై పచ్చని చారలు కనపడతాయి.

చికిత్స..

ఈ వ్యాధి వైరస్ వల్ల సోకడం వలన చికిత్సతో ప్రయోజనం ఉండదు. వ్యాధి సోకిన జీవిని వేరు చేసి సెకండరీ బ్యాక్టీరియా ద్వారా కలిగే అనర్థాల నివారణకు యాంటీబయోటిక్స్ 3-5 రోజులు వరుసగా వాడాలి. జ్వరం, కాళ్ల నొప్పులు తగ్గడానికి పెయిన్ కిల్లర్స్ వాడాలి. నీరసం తగ్గడానికి బి-కాంప్లెక్స్ ఇంజక్షన్లు వాడాలి. 1 శాతం పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో నోటి పుండ్లను, కాలి పుండ్లను శుభ్రం చేసి నోటి పుండ్లకు బోరో గ్లిసరిన్, కాలి పుండ్లకు జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. కాలి పుండ్లకు ఈగలు వాలకుండా వేప నూనె లేదా నిమ్మెంట్ పూయాలి. నోటి పుండ్లకు మందు పూయక ముందు నీరసపడిన జీవాలకు గంజి/అంబలి/గ్లుకోజ్ నీళ్లు తాగించాలి.


గాలికుంటు వ్యాధి టీకా ఇస్తున్న వైద్యురాలు

నివారణ...

గాలికుంటు వ్యాధి చికిత్స వ్యయ ప్రయాసలతో కూడుకున్నందున, నివారణ మార్గాలపై శ్రద్ధ వహించాలి. గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు మొదటిసారి 2 నెలల వయసున్నలో బూస్టర్‌డోస్ ఒక మాసం తర్వాత వేయించాలి. ఆ తరువాత ప్రతి సంవత్సరంకు ఒక సారి క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి. టీకాలు వేసిన తర్వాత 1-3 వారాల్లో వ్యాధి నిరోధక శక్తి పెంపొంది, సంవత్సర కాలం వరకు వ్యాధి సోకకుండా ఉంటుంది. నిండు చూడిగా ఉన్న పశువులకు ఈనిన తరువాత టీకాలు వేయిస్తే మంచిది. ప్రతి పశువుకు టీకాలు వేయించడం అవసరం. రాష్ట్రంలో అన్ని కాలాల్లో వ్యాధి అక్కడక్కడ ప్రబలుతుండడంతో ప్రతి సంవత్సరం అన్ని వైరస్ స్ట్రెయిన్‌లతో కూడిన టీకాలు వేయించాలి. గొర్రెలు, మేకలు, పందుల్లో ఈ వ్యాధి తీవ్రత తక్కువున్నప్పటికీ, గ్రామంలోని ఇతర పశు సంతతికి వ్యాధిని వ్యాపింప జేస్తాయి. అందువల్ల పశువులతో పాటు వీటికి కూడా నిరోధక టీకాలు వేయించడం అవసరం. వ్యాధిని కలుగజేసే వైరస్ గాలి ద్వారా 60 కి.మీ.పైగా త్వరితగతిన ఇతర ప్రాంతాలకు వ్యాపిస్తుంది. కావున అనుమానం కలిగిన వెంటనే వ్యాధి సోకని ప్రాంతాల్లో నివారణ చర్యలు చేపట్టాలి.

గాలికుంటు టీకాలు సద్వినియోగం చేసుకోవాలి



ప్రభుత్వం అమలు చేస్తున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం డిసెంబర్ 29న ప్రారంభించాం. జిల్లాలో ఇప్పటికరకు 76,932 పశులకు టీకాలు వేశాం. మిగతా అన్ని పశులకు టీకాలు కవర్ చేస్తాం. ఈ నెల 13 వరకు అమలు చేస్తున్న గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని పశుపోషకులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలి. అన్ని పశువులకు ఉచితంగానే గాలికుంటు టీకాలు వేస్తారు. ఇందుకోసం జిల్లాలో 61 టీ మ్‌లు ఏర్పాటు చేశాం. గాలికుంటు వ్యాధి అత్యంత ప్రమాదకరమైంది. ఈ వ్యాధి మూలంగా పాలు ఇచ్చే గేదెలలో పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోతుంది. పనిచేసే పశువుల్లో సత్తువ కోల్పోయి పనిచేయవు.

- డా.అంజయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి

సబ్సిడీ గొర్రెలపై నిఘా

- గొర్రెలను అమ్మినా, కొన్నా చట్టరీత్యా చర్యలు
- పశుసంవర్ధకశాఖ, పోలీసు శాఖకు కలెక్టర్ ఆదేశాలు
- అప్రమత్తమైన అధికారులు

దుబ్బాక టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమల ఆర్థికాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సబ్సిడీ గొర్రెల పథకం విజయవంతమైంది. జిల్లాలో 22 మండలాల్లో 9,250 గొర్రెల యూనిట్లకు సుమారు రెండున్నర లక్షల గొర్రెలను లబ్ధిదారులకు అందజేశారు. సబ్సిడీ గొర్రెల యూనిట్లను అందజేయడంలో జిల్లా మూడవ స్థానంలో నిలిచింది. గొర్రెల ఉత్పత్తి బాగా పెరిగి మాంసం దిగుమతిని తగ్గించడంతో పాటు రాష్ట్రంలోని గొల్లకురుమలు ఆర్థికంగా ఎదుగాలన్న మంచి ఉద్దేశంతో కొనసాగుతున్నది సబ్సిడీ గొర్రెల పథకం. అయితే కొందరు దళారులు గొల్లకురుమలను తప్పుదోవ పట్టిస్తూ పథకాన్ని అప్రతిష్ఠ పాలు చేసేందుకు ప్రయత్నిస్తుండగా ప్రభుత్వం వెంటనే అప్రమత్తమైంది. సబ్సిడీ గొర్రెలను అమ్మినా, కొన్నా చట్టరీత్యా శిక్షించేందుకు చర్యలు ప్రారంభించింది. అందుకు గొర్రెలపై గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. అందుకు అవసరమైన ఆదేశాలను జిల్లా కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి సంబంధిత పశుసంవర్ధకశాఖతో పాటు పోలీసు శాఖకు పకడ్బందీగా ఆదేశాలు జారీ చేశారు. దుబ్బాక మండలంలోని అచ్చుమాయిపల్లి, కమ్మర్‌పల్లి గ్రామాల్లోని సబ్సిడీ గొర్రెలను అర్ధరాత్రి అక్రమంగా తరలిస్తుండగా చీకోడ్ చౌరస్తాలో పోలీసులు పట్టుకోవడంతో ప్రభుత్వ యంత్రాంగం నిఘాను పెంచింది. అక్రమంగా తరలిస్తున్న 222 గొర్రెలలో 166 గొర్రెలు ప్రభుత్వ సబ్సిడీ కింద అందజేసిన గొర్రెలుండడంతో లబ్ధిదారులతో పాటు దళారులను పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. ఇలాంటి సంఘటనలు జిల్లాలో పునరావృత్తం కాకుండా ఉండేందుకు గట్టి నిఘాను ఏర్పాటు చేశారు. గొర్రెలను అమ్మినా, రిసైక్లింగ్ చేసినా వెంటనే సమాచారం అందేవిధంగా అధికారులు చర్యలు ప్రారంభించారు. అందుకు జిల్లాలోని ఆయా మండలాల వారీగా తహసీల్దార్లు, ఎంపీడీవోలు పర్యవేక్షించనున్నారు. ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి అంజయ్యను కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి ఆదేశించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడవలసిన బాధ్యత ఉందని, ప్రభుత్వం కేటాయించిన జిల్లాలోనే గొర్రెలను కొనుగోలు చేయాలని కఠిన నిబంధనలను జారీ చేశారు. ఇదిలా ఉంటే జిల్లాలో గొల్ల కురుమలకు అందజేసిన గొర్రెలకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ అవసరమైన మందులను అందజేస్తున్నారు. ఒక్కో యూనిట్‌కు 680 రూపాయల విలువైన మందులను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్నది. గొల్లకురుమలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సంచార పశువైద్యశాలలను ఏర్పాటు చేసింది. వచ్చే కొద్దిరోజుల్లో గొర్రెలకు వాక్సినేషన్ వేసేందుకు పశువైద్య అధికారులు సిద్ధమవుతున్నారు.


అక్రమంగా తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్న సబ్సిడీ గొర్రెలను లెక్కిస్తున్న పోలీసులు (ఫైల్)


పెద్దగుండవెల్లిలో సబ్సిడీ గొర్రెలకు వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

సబ్సిడీ గొర్రెలను అమ్మినా, కొన్నా కేసులు తప్పవు



సబ్సిడీ గొర్రెలను లబ్ధిదారులు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకోవద్దు. కొనుగోలు జరుపవద్దు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే కేసులు తప్పవు. సబ్సిడీ గొర్రెలకు పుట్టిన పిల్లలను మాత్రమే అమ్ముకోవాలి. దళారుల మాయ మాటలకు గొల్లకురుమలు మోసపోవద్దు. ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తే భవిష్యత్‌లో ప్రభుత్వ సహకారం ఉండదు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాం. వాటిని సద్వినియోగం చేసుకోవాలి. గొర్రెలు అనారోగ్యానికి గురైతే వెంటనే సమాచారం ఇవ్వాలి.

- జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి, అంజయ్య



పంచాయతీ

పోరుకు సన్నాహాలు

- జూలైతో ముగియనున్న ప్రస్తుత పాలకవర్గం పదవీకాలం
- 399 పంచాయతీల్లో 5,75,342 మంది ఓటర్లు
- ఇటీవల నూతనంగా 7పంచాయతీల ఏర్పాటు
- జిల్లాలో మరో 99 పంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు
- కొత్త పంచాయతీలపై త్వరలోనే ప్రభుత్వ నిర్ణయం
- ఎన్నికల నిర్వహణకు కావాల్సిన ఏర్పాట్లలో అధికారులు
- మహారాష్ట్రలోని ఔరద్ నుంచి 1781 బ్యాలెట్ బాక్సులు
- ఈనెల 11న హైదరాబాద్‌లో జిల్లా అధికారులతో ఎన్నికల కమిషన్ సమావేశం

సిద్దిపేట ప్రతినిధి, నమస్తే తెలంగాణ : గ్రామ పంచాయతీ ఎన్నికల పోరుకు రంగం సిద్ధమవుతున్నది.. నిర్ణీత గడువులోగా పంచాయతీ ఎన్నికలను నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ వేగం పెంచింది. ప్రస్తుత పాలకవర్గం పదవీ కాలం జూలైతో ముగియనున్నది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు ఏప్రిల్ లేదా మే నెలలో ఎన్నికలు జరుపాలనే ఆలోచనలో ఎన్నికల కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాగా ఈ నెల 11న హైదరాబాద్‌లో జిల్లా అధికారులతో ఎన్నికల కమిషన్ సమావేశం నిర్వహించనుంది. మహారాష్ట్రలోని ఔరద్ ప్రాంతం నుంచి 1781 బ్యాలెట్ బాక్సులను తెప్పించాలని జిల్లా అధికారులకు ఎన్నికల కమిషన్ ఆదేశాలను జారీ చేసింది. ఈనేపథ్యంలో అధికారులు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నమైన వైనంపై ''నమస్తే తెలంగాణ ప్రతినిధి'' అందిస్తున్న ప్రత్యేక కథనం..

జిల్లాలో 22 మండలాల్లో ప్రస్తుతం 399 గ్రామపంచాయతీలున్నాయి. వీటి పాలకవర్గ పదవీకాలం జులై మాసంతో పూర్తవుతున్నది. నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం కేసీఆర్ ఇప్పటికే స్పష్టం చేశారు. దీంతో ఎన్నికల ఎప్పుడు నిర్వహించిన సిద్ధంగా ఉండాలని అందుకు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఎన్నికల కమిషన్ జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. జిల్లాలో ఎన్ని గ్రామ పంచాయతీలున్నాయి..? వార్డులెన్ని..? ఎన్నికల నిర్వహణకు ఎన్ని బ్యాలెట్ బాక్సలు అవసరం.? ఎంత మంది సిబ్బంది ఉన్నారు..? ఎంత మంది అవసరం ఉంటుంది..? తదితర అంశాలపై జిల్లా పంచాయతీ అధికారిని ఎన్నికల కమిషన్ వివరాలను కోరింది. ఎన్నికల ఏర్పాట్లపై ఈ నెల 11న హైదరాబాద్‌లో జిల్లా అధికారులతో ఎన్నికల కమిషన్ సమావేశం కానుంది. ఈ సమావేశానికి కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి, పోలీస్ కమిషనర్ శివకుమార్‌లతో పాటు డీపీవో సురేశ్‌బాబు, ఇతర అధికారులు హాజరు కానున్నట్లు సమాచారం. సమావేశానికి అవసరమైన సమాచారం సేకరించే పనిలో అధికారులున్నారు. ప్రస్తుతం జిల్లాలో 399 గ్రామ పంచాయతీలుండగా, మూడు మాసాల కిందట జిల్లాలో 7నూతన గ్రామపంచాయతీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీంతో జిల్లా లో పంచాయతీల సంఖ్య 406కు చేరింది. ఇవే కాకుండా వివిధ మండలాల నుంచి నూతన గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయాలని వచ్చిన 99 ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా అధికారులు పంపించారు. నూతన పంచాయతీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

399 గ్రామ పంచాయతీల్లో 5,75,342 మంది ఓటర్లు.

ప్రస్తుతం ఉన్న 399 గ్రామపంచాయతీల్లో 2011 జనాభా లెక్కల ప్రకారం 8,17,245 మంది జనాభా ఉండగా, వీరిలో 5,75,342 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల సమయానికి ఓటర్ల సంఖ్య మరింతగా పెరుగుతున్నది. ప్రస్తుత గ్రామ పంచాయతీల్లో 4 వేల వరకు వార్డులు ఉన్నాయి. ఒక్కొక్క వార్డుకు ఒక్కో పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేస్తారు. ప్రతి పోలింగ్ బూత్‌కు సరాసరిగా నలుగురు సిబ్బంది అవసరం ఉంటుంది. వీటికి తోడుగా ఇటీవల కొత్తగా 7 గ్రామపంచాయతీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇవే కాకుండా కొత్తగా వివిధ మండలాలను నుంచి గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయాలని 99 గ్రామాల నుంచి ప్రతిపాదనలు ప్రభుత్వానికి వెళ్లాయి. ఈ 99 గ్రామాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేస్తే ఆ సంఖ్య జిలాల్లో పెద్దదిగానే మారనుంది. పంచాయతీల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కొత్త, పాత పంచాయతీలు అన్ని కలిపితే మొత్తంగా 505 గ్రామ పంచాయతీలు అవుతాయి. దీంతో జిల్లాలో వార్డుల సంఖ్య కూడా గణనీయంగా పెరగనుంది. సరాసరిగా వార్డుల సంఖ్య 5వేల నుంచి 5,200 వరకు పెరిగే అవకాశాలున్నాయి.

మహారాష్ట్ర నుంచి 1781 బ్యాలెట్ బాక్సులు

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను ఎప్పుడు నిర్వహించిన సిద్ధంగా ఉండాలని అధికారులను ఎన్నికల కమిషన్ ఆదేశించడంతో ఆ ఏర్పాట్లలో అధికారులు తలమునకలైనారు. పంచాయతీ ఎన్నికలను బ్యాలెట్ పేపర్ ఆధారంగా నిర్వహించనున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లను చేస్తున్నారు. ఎన్నికలను జిల్లాలో రెండు దశల్లో నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇందుకు అవసరమైన బ్యాలెట్ బాక్సులను సమకూర్చుకుంటున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న బ్యాలెట్ బాక్సులతో పాటుగా అదనంగా మహారాష్ట్రలోని ఔరద్ ప్రాంతం నుంచి 1781 బ్యాలెట్ బాక్సులను తెప్పించాలని జిల్లా అధికారులకు ఎన్నికల కమిషన్ ఆదేశాలను జారీ చేసింది. దీంతో వాటిని తెప్పించే పనిలో ఉన్నట్లు జిల్లా పంచాయతీ అధికారి సురేశ్‌బాబు 'నమస్తే తెలంగాణ ప్రతినిధి'కి వివరించారు. ఈనెల 11న హైదరాబాద్‌లో జరిగే సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం. ప్రత్యేకంగా ఒక సాఫ్ట్‌వేర్ కూడా ఇన్‌స్టాల్ చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల తరహాలో పోలింగ్ స్లిప్పులను కూడా ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకునేలా ఏర్పాట్లు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

రెడీ..

ప్రారంభోత్సవానికి ముస్తాబైన పోలీస్ కమాండ్ కంట్రోల్ రూం



భవనంలోపల సకల సౌకర్యాలతో నిర్మించిన గదులు

సిద్దిపేట అర్బన్: సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామ శివారులో ఇందూరు ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో అత్యంత అధునాతన హంగులతో నిర్మించిన పోలీస్ కమాండ్ కంట్రోల్‌రూం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. భారీ నీటి పారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రత్యేక చొరువతో ఈ భవనం ఏర్పాటైంది.రూ.3కోట్ల వ్యయంతో సకల సౌకర్యాలు, అధునాతన హంగులతో 14 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవనం నిర్మించారు. ప్రస్తుతం పోలీస్ కమిషనరేట్‌లో ఉన్న పోలీస్ కంట్రోల్ రూంను ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో కొత్తగా నిర్మించిన పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలోకి మార్చనున్నారు. మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక చొరువతో ఇందూర్ కళాశాల సమీపంలో సుమారు 6.30 ఎకరాల స్థలాన్ని పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయం కోసం కేటాయించారు. భవన నిర్మాణం కోసం రూ.3 కోట్లు మంజూరు కావడంతో పనులు సకాలంలో పూర్తి చేశారు. నూతనంగా నిర్మించిన ఈ భవనంలో కాన్ఫరెన్స్‌హాల్, మరో మూడు హాళ్లు, ఆరు గదులు, క్యాంటీన్, ఇద్దరు అదనపు సీపీ గదులు, ఎస్‌బీ, ఇంటలీజెన్స్, ఐటీ కోర్ టీం, కమిషనర్ క్రైం కంట్రోల్ బ్యూరో, డిజిటల్ రూమ్స్, సెంట్రీ రూం వంటివి ఇక్కడ సమకూర్చనున్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రం ఏర్పాటైన రోజునే కలెక్టరేట్, సీపీ కార్యాలయాలు ఏర్పాటు చేశారు. అంతవరకు మోడల్ పోలీస్ స్టేషన్‌గా నిర్మించిన వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో పలు మార్పులు చేయించి పోలీస్ కమిషనరేట్‌గా తీర్చిదిద్దారు. ప్రస్తుతం సిద్దిపేట పట్టణంలో ఉన్న పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఇక్కడికి మారితే ఆ భవనంలోకి వన్‌టౌన్ పోలీస్‌స్టేసన్ తిరిగి ఏర్పాటు కానుంది. ఇప్పుడు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఉన్న భవనంలో ఏసీపీ ఆఫీస్ ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తున్నది. సిద్దిపేటలో పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఏర్పాటైన తర్వాత అనేక అధునాతన హంగులను, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకున్నారు. జిల్లాలో సుమారు 800 సీసీ కెమెరాలు ఏర్పాటు, జిల్లా కేంద్రంలో రూ. 1.58 కోట్ల వ్యయంతో అధునాతన సిగ్నలింగ్, లేక్‌పోలీసింగ్, మైక్అనౌన్స్‌మెంట్, పట్టణంలో స్వచ్ఛత, హెల్మెట్, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించేవిధంగా ప్రజలకు డిజిటల్ స్క్రీన్‌లు ఏర్పాటు, తదితర వాటిని కమిషనరేట్ కార్యాలయంతో అనుసంధానం చేశారు. త్వరలోనే భారీ నీటి పారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ప్రారంభోత్సవం చేయనున్నారు.



జాతీయ స్థాయి డాడ్జ్‌బాల్ పోటీలకు

జిల్లా విద్యార్థులు


బి.సందీప్


బి.శ్రీకాంత్


కె.రజినీకాంత్


ఎం.వినయ్


బి.అఖిల


కె.సౌమ్య


వి.ప్రత్యూష


ఎ.విశాలక్ష్మి

- రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు
- 8మంది క్రీడాకారుల ఎంపిక
- ఈనెల 8న మహారాష్ట్ర అమరావతిలో జాతీయ స్థాయి పోటీలు
- ప్రాచుర్యం పొందుతున్న క్రీడలో విద్యార్థులు ప్రతిభ

కొండపాక: 2017 డిసెంబర్ 19న కొండపాకలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి డాడ్జ్‌బాల్ పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు పాల్గొని ప్రతిభ చూపింది. కాగా ఈ పోటీలలో సిద్దిపేట జిల్లాకు చెందిన క్రీడారత్నాలు తమ సత్తాను చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-17 బాలబాలికల విభాగంలో జిల్లా నుంచి 8మంది క్రీడాకారులు ఎంపికవడం విశేషం. ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న డాడ్జ్‌బాల్ క్రీడలో తమదైన శైలిలో ప్రతిభను చూపి సెలక్టర్ల దృష్టిని జిల్లా విద్యార్థులు ఆకర్షించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో ఉమ్మడి మెదక్ జిల్లా విద్యార్థులు పాల్గొనగా, ఏకంగా 8మంది క్రీడాకారులు సిద్దిపేట నుంచి జాతీయ స్థాయికి ఎంపికై అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలోనే తొలిసారిగా ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో డాడ్జ్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలను కొండపాకలో నిర్వహించారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని ఐదు జిల్లాల క్రీడాకారులు హాజరవ్వగా, సెలక్టర్లు అండర్-17 బాలుర విభాగంలో పది మందిని , బాలికల విభాగంలో 10మంది క్రీడాకారులను జాతీయ స్థాయి ఎంపిక చేయగా, ఉమ్మడి జిల్లా నుంచి నలుగురు బాలురు, నలుగురు బాలికలు ఎంపికై తెలంగాణ రాష్ట్ర డాడ్జ్‌బాల్ జట్టులో అగ్రభాగాన్ని అందుకున్నారు.

జాతీయ స్థాయి పోటీలకు..



63వ జాతీయ స్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి అండర్-17బాలికల విభాగంలో నలుగురు విద్యార్థినులు ఎంపికయ్యారు. సిద్దిపేట రూరల్ మండలం జక్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కె.సౌమ్య, సిద్దిపేట బాలికల పాఠశాలకు చెందిన వి.ప్రత్యూష, గట్యామల్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బి.అఖిల, సిద్దిపేటలోని సహస్త్ర హైస్కూల్‌లో చదువుతున్న ఎ.విశాలక్ష్మిలు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో చిన్నకోడూరు జడ్పీహెచ్‌కు చెందిన బి.సందీప్, సిద్దిపేట ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కె. రజనీకాంత్, కొండపాకలోని వేద ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన ఎం.వినయ్, మిరుదొడ్డి మండలం చెప్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన బి. శ్రీకాంత్‌లు ఎంపికయ్యారు.

8న మహారాష్ట్రలోని అమరావతికి..

ఈనెల 8నుంచి 10వ తేదీ వరకు మహారాష్ట్రలోని అమరావతిలో 63వ జాతీయ స్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ డాడ్జ్‌బాల్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు దేశవ్యాప్తంగా క్రీడాకారులు హాజరవుతున్నారు. తెలంగాణ నుంచి 10మంది బాలికలు, 10మంది బాలురు హాజరవుతున్నారు. మెదక్, ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాలకు చెందిన క్రీడాకారులు తెలంగాణ డాడ్జ్‌బాల్ జట్టుకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో పోటీ పడేందుకోసం రాష్ట్ర డాడ్జ్‌బాల్ జట్టు అమరావతికి వెళ్లనుంది. ఎస్‌జీఎఫ్ క్రీడ నిర్వాహకులు క్రీడాకారులు వెళ్లేందుకోసం పూర్తిస్థాయి ఏర్పాట్లను చేశారు. క్రీడాకారులకు దుస్తువులతో పాటు షూలను కూడా అందజేస్తున్నారు. తెలంగాణ జట్టు జాతీయ స్థాయిలోనూ రాణించే విధంగా క్రీడలో నిష్ణాతులైన వారి చేత శిక్షణ అందిస్తున్నారు.

డాడ్జ్‌బాల్ క్రీడ ప్రత్యేకతలు..

డాడ్జ్‌బాల్ క్రీడ అనేది మొన్నటి వరకు మన దేశంలోని పాఠశాలల్లో సరద కోసం ఆడించిన ఆట. విద్యార్థులే కాదు పెద్దలు సైతం ఈ ఫన్నీ గేమ్‌ను ఆడి ఆనందాన్ని వెలిబుచ్చే వారు. అయితే ఈ క్రీడకు అమెరికా దేశస్తులు మెరుగులద్ది క్రీడ నియమనిబంధనలు రూపొందించి ప్రత్యేక క్రీడగా రూపొందించారు. ఇప్పుడిప్పుడే ఈ క్రీడ అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందుతుంది. జాతీయ స్కూల్‌గేమ్ ఫెడరేషన్ ఈ క్రీడను గుర్తించి విద్యార్థులకు డాడ్జ్‌బాల్ క్రీడను నేర్పడంతో పాటు ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించేందుకు ఎస్‌జీఎఫ్ క్రీడల్లో చేర్చింది. తక్కువ ఖర్చు, క్రీడ పరికరాలతో ఈ ఆటను ఆడిస్తారు. క్రీడల నిర్వహణ కోసం తక్కువ స్థలంలోనే కోర్టును ఏర్పాటు చేసి వెసులుబాటు ఈ క్రీడకు మరింత ఆధారణను తీసుకవస్తున్నది. కేవలం రెండు బాల్స్, ఇరు జట్లలో పది మంది క్రీడాకారుల చొప్పున ఈ క్రీడను నిర్వహిస్తారు. 5-5నిమిషాల చొప్పున మూడు సెట్లలో ఈ క్రీడను నిర్వహించి విజేతను నిర్వహిస్తారు. వినోదంతో పాటు మానసిక, శారీరక దృఢత్వాన్ని అందించే క్రీడగా డాడ్జ్‌బాల్ మన క్రీడాకారులను ఆకట్టుకుంది.

అరుదైన క్రీడలో అద్భుత రాణింపు



డాడ్జ్‌బాల్ క్రీడ అందరికీ కొత్తదే. ఫన్నీగేమ్‌గా వ్యాయామ విద్యార్థులకు పాత ఆటే అయిన సవరించుకున్న నియమనిబంధనలతో అంతర్జాతీయ క్రీడగా అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ అరుదైన క్రీడలో జిల్లా క్రీడాకారులు నైపుణ్యంతో రాణించారు. సిద్దిపేట జిల్లా క్రీడాకారులు 8మంది జాతీయ స్థాయికి ఎంపికావడం అభినందనీయం. ఇదే ఉత్సాహంతో జాతీయ స్థాయిలోనూ క్రీడా చాతుర్యాన్ని కనబర్చి తెలంగాణకు పేరుకు తీసుకరావాలి. జాతీయ స్థాయి క్రీడల కోసం వెళ్తున్న విద్యార్థులకు కావాల్సిన ఏర్పాట్లను అందించాం. విద్యార్థులతో పాటు ఇద్దరు కోచ్‌లను వెంట పంపుతున్నాం.

-పాతూరి సుజాత, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి



రాష్ట్రస్థాయి డాడ్జ్‌బాల్ పోటీలో గెలుపొందిన ఉమ్మడి మెదక్ జిల్లా బాలుర జట్టు (ఫైల్)



రాష్ట్రస్థాయి డాడ్జ్‌బాల్ పోటీలో గెలుపొందిన ఉమ్మడి మెదక్ జిల్లా బాలికల జట్టు(ఫైల్)

పనులు ధనాధన్

తూప్రాన్, నమస్తే తెలంగాణ : మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ పనులు జోరుగా సాగుతున్నాయి. మొదటి దశ పనుల్లో భాగంగా లైన్‌కు అవసరమైన స్థాయి భూమి కటింగ్ పనులు కొనసాగుతున్నాయి. లైన్ మధ్యలో వచ్చిన ఎత్తైన బండరాళ్లను పగుల కొట్టడం, భూమి తవ్వకం వంటి పనులు జోరుగా సాగుతున్నాయి. మనోహరాబాద్ మండల కేంద్రంలో గల రైల్వేస్టేషన్ నుంచి పాలాట, రామాయిపల్లి తూప్రాన్ మండలం వెంకటాపూర్ అగ్రహారం, ఘన్‌పూర్ నర్సంపల్లి గ్రామాల మీదుగా వెళ్తున్న రైల్వేలైన్‌కు అవసరమైన భూమి సేకరణ దాదాపుగా పూర్తి కావచ్చింది. తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో కలిపి మొత్తం సుమారు 165 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉండగా ఇప్పటికే 110 ఎకరాల భూమిని రైతుల పేరు మీద నుంచి రైల్వే శాఖ మీదుగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి భూసేకరణ వేగవంతంగా కొనసాగిస్తున్నారు. మిగిలిన మరో 55 ఎకరాల భూమిని కూడా త్వరగా సేకరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అందుకు అవసరమైన రైతులతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ రైతులను ఒప్పించే పనిలో


రైల్వేలైన్‌లో భాగంగా జరుగుతున్న పనులు

- శరవేగంగా కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్ పనులు
- భూనిర్వాసితులతో సమావేశమవుతున్న రెవెన్యూ అధికారులు
- తగిన పరిహారం చెల్లింపు, ముందుకొస్తున్న యజమానులు
- 165 ఎకరాలకు ఇప్పటికే 110 ఎకరాల భూసేకరణ పూర్తి
- మిగతా 55 ఎకరాల సేకరణకు వడివడిగా చర్యలు

రెవెన్యూ అధికారులున్నారు. తూప్రాన్ ఆర్డీవో వోజే మధు స్థానిక తహసీల్దార్‌తో కలిసి ఇప్పటికే పలు సార్లు రైతులతో సమావేశమయ్యారు. ఆర్డీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయంలో పలుసార్లు సమావేశాలు చేసిన అధికారులు గ్రామాల్లోకి వెళ్లి రైతులను ఒప్పించే పనిలో ఉన్నారు. రైల్వేలైన్ ఏర్పాటుతో జరిగే లాభాలతో పాటు చేసే పని కూడా సమాజసేవలో భాగమే అనే విషయాన్ని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. లైన్ ఏర్పాటవుతున్న పరధిలో గల భూమిని సర్వే చేసి రైతుల వివరాలు నమోదు చేసుకుంటూ భూనిర్వాసితుల రికార్డులు పరిశీలిస్తున్నారు. దాదాపుగా సేకరణ పూర్తి చేసే పనిలో ఉన్న అధికారులు త్వరగా పూర్తి చేసి రైల్వే శాఖ అధికారులకు అప్పగించాలనే లక్ష్యంతో ఉన్నారు.

భూసేకరణపైనే దృష్టంతా ..

మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్‌కు అవసరమైన భూ సేకరణపై దృష్టి పెట్టాం. త్వరలో పూర్తి చేసేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకున్నాం. తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో కలిపి మొత్తం 165 ఎకరాల భూమి అవసరముందని గుర్తించాం. ఇప్పటికే 110ఎకరాల భూమి సేకరణ పూర్తిచేశాం. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కూడా పూర్తిచేశాం. మిగిలిన 55ఎకరాల భూమిని కూడా త్వరలో సేకరించి సంబంధిత శాఖ అధికారులకు అప్పగిస్తాం. త్వరలో పూర్తి స్థాయిలో భూ సేకరణ పూర్తి చేయనున్నాం. **- ఆర్డీవో మధు, తూప్రాన్**

జిల్లాలో 'డబుల్' ఇండ్లకు రూ. 600కోట్లు..

- ఇప్పటికే రూ.299 కోట్లు విడుదల..
- 1630 మంది లబ్ధిదారులకు ఇండ్లు అందజేత
- జిల్లా నోడల్ అధికారి వెంకటేశ్వర్లు

దుబ్బాక, నమస్తే తెలంగాణ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్ల పథకం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని డబుల్ బెడ్‌రూం ఇండ్ల జిల్లా నోడల్ అధికారి, డీఎస్‌వో వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం దుబ్బాకలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్.. నిరు పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రవేశపెట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పథకం భారతదేశంలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. మంత్రి హరీశ్‌రావు సహకారంతో రాష్ట్రంలో అధిక డబుల్ బెడ్‌రూం ఇండ్లు జిల్లాకు మంజూరైనట్లు పేర్కొన్నారు. జిల్లాలోనే అత్యధికంగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. జిల్లాలో రూ.600 కోటతో 11000 డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మించ తలపెట్టినట్లు ఆయన వివరించారు. ఇప్పటి వరకు 9 వేలకు పైగా డబుల్ బెడ్‌రేం ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. జూన్ 2018 వరకు మరో 2 వేల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించి, టార్గెట్‌ను పూర్తి చేస్తామని తెలిపారు. ఇప్పటివరకు 1630 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లను అందజేసినట్లు చెప్పారు. ఇండ్ల నిర్మాణాల్లో గుత్తేదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగడం లేదన్నారు. జిల్లా కలెక్టర్ గుత్తేదారుల ఖాతాల్లోకి వెంట బిల్లులకు సంబంధించిన డబ్బులు పంపిణీ చేస్తున్నారని.. ఇప్పటి వరకు గుత్తేదారులకు రూ.299 కోట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇండ్ల పంపిణీలో అవతవకలు లేకుండా పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఆదర్శంగా మారడంతో ఇతర రాష్ర్టాలు, విదేశీ ఎన్నారైలు ఇక్కడికి వచ్చి చూసి ప్రశంసిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. సమయంలో దుబ్బాక ఏఎంసీ చైర్మన్ గుండెల్లి ఎల్లారెడ్డి, వైస్‌చైర్మన్ పోలబోయిన నారా గౌడ్, నాయకులు అస్క రవి, నరేవ్ తదితరులు పాల్గొన్నారు.


దుబ్బాకలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలిస్తున్న జిల్లా నోడల్ అధికారి వెంకటేశ్వర్లు

ప్రాజెక్టుల నిర్మాణాలు విజయవంతం కావాలి


ఆజ్మీర్ దర్గాలో ఛాదర్ సమర్పిస్తున్న సిద్దిపేట కౌన్సిలర్లు

సిద్దిపేట మున్సిపాలిటీ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టు నిర్మాణాలు, ప్రజా సంక్షేమ పథకాలు విజయవంతంగా కావాలని ఆకాంక్షిస్తు రాజస్థాన్‌లోని దర్గాలో గురువారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్టు సిద్దిపేట మున్సిపల్ కౌన్సిలర్లు అబ్దుల్ మోయిజ్, జావేద్‌లు తెలిపారు. అలాగే, భారీ నీటిపారుదుల శాఖ మంత్రి హరీశ్‌రావు పేరున రాజస్థాన్‌లోని అజ్మీర్ దర్గాలో హజ్రత్ ఖాజా మోయినోద్దీన్ ఘరీబ్ నవాజ్ సన్నిధిలో ఛాదర్ సమర్పించినట్టు తెలిపారు. సిద్దిపేటను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రికి సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని వేడుకున్నట్లు తెలిపారు. వారితో జమ్ము, అక్బర్, ఖలీల్, ఖదీర్ పాల్గొన్నారు.

లెక్చరర్ల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీకి సన్మానం


సుధాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న ప్రభుత్వ జూనియర్ లెక్చరర్లు

సిద్దిపేట రూరల్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్ల సంఘానికి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైనా స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల సుధాకర్‌రెడ్డిని గురువారం కళాశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి మాట్లడుతూ.. తమ కళాశాల నుంచి అధ్యాపక సంఘాల బాధ్యులుగా రాష్ట్రస్థాయిలో ఉండడం అభినందనీయమన్నారు. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన కార్యవర్గానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకరాజం, లెక్చరర్లు ఉన్నారు.


ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను గురువారం మెడికల్ హెల్త్ ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు హరిబాబు, ఆంజనేయులు తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి, అభినందించారు.
– సిద్దిపేట అర్బన్

మాచాపూర్ గ్రామ సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి


సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ఉప సర్పంచ్, వార్డు సభ్యులు

సిద్దిపేట టౌన్ : అధికార దుర్వినియోగానికి పాల్పడిన చిన్నకోడూరు మండలం మాచాపూర్ గ్రామ సర్పంచ్ ఏలేటి అరుణను వెంటనే తొలగించాలని ఉప సర్పంచ్ యాట యాదయ్య అన్నారు. సిద్దిపేటలోని ప్రెస్‌క్లబ్‌లో మాచాపూర్ గ్రామ వార్డు సభ్యులు లక్ష్మి, లావణ్య, సత్యలక్ష్మి, ఎండీ రస్తలతో కలిసి విలేకరులతో మాట్లా డారు. ఇప్పటి వరకు మాచాపూర్ గ్రామ పంచాయతీలో రూ.20.26 లక్షలపైగా అవినీతి జరిగిందని ఆరోపించారు. ఎలాంటి పనులు చూపకుండానే నిధులు డ్రా చేశారన్నారు. ఇంత జరుగుతున్నా పంచాయతీ అధికారులు సర్పంచ్‌పై చర్యలు తీసుకోలేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి సర్పంచ్ అరుణపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు డిమాండ్ చేశారు.

కస్తూరిపల్లి మాజీ ఉప సర్పంచ్ సందెబోయిన లింగయ్య మృతి

చిన్నకోడూరు : మండలంలోని కస్తూరిపల్లి గ్రామ మొదటి ఉప సర్పంచ్ సందెబోయిన లింగయ్య (80) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఈ మేరకుఎంపీపీ మాణిక్యరెడ్డి, స్థానిక సర్పంచ్ పొర్ల బాల్‌రాజు, ఉప సర్పంచ్ వైకుంఠంతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు ఓజయ్య, మల్లేశ్, ఎల్లయ్య తదితరులు ఉన్నారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు.

మైనార్టీ గురుకులంలో కిట్లు పంపిణీ


కిట్లు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్, తదితరులు

సిద్దిపేట అర్బన్ : ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా భోదన లభిస్తుందని 28వ వార్డు కౌన్సిలర్ లక్ష్మి రాజు అన్నారు. గురువారం వార్డులోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు కాస్మోటిక్ కిట్స్ పంపిణీ చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లింగం, టీఆర్‌ఎస్ నేతలు అర్షద్, శేఖర్, కుమార్‌రెడ్డి, చింటు, శ్రావణ్, మురళి, నవీన్ ఉన్నారు.

దుబ్బాకలో 'స్వచ్ఛ సర్వేక్షణ్' ఢిల్లీ బృందం


స్వచ్ఛత పనులపై కమిషనర్‌తో సమీక్షిస్తున్న ఢిలీ బృందం

దుబ్బాక టౌన్ : దుబ్బాకలో జరుగుతున్న స్వచ్ఛత పనుల తీరును పరిశీలించేందుకు స్వచ్ఛ సర్వేక్షన్ -2018 ఢిల్లీ నుంచి ప్రత్యేక బృందం నగరపంచాయతీలో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు సోమ్‌నాథ్, రాజశేఖర్, ప్రశాంత్‌తోపాటు సర్వేయర్ వెంకటేశ్‌లు కమిషనర్ నర్సయ్యతో సమీక్షించారు.

ఈ సందర్భంగా గతేడాదిగా నగరపంచాయతీ వార్డుల్లో తీసుకున్న స్వచ్ఛత పనులకు చెందిన రికార్డులను పరిశీలించారు. డ్రైనేజీ వ్యవస్థ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, చెత్త సేకరణ తదితర అంశాలపై వారు సమీక్షించారు. ప్రజల కోసం చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై ఆరా తీశారు. రెండు రోజులపాటు వార్డుల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి చేపట్టిన పనులను పరిశీలించనున్నట్లు కమిషనర్ నర్సయ్య వివరించారు. అలాగే, నగరపంచాయతీ కార్యాలయం సమీపంలో గోడలపై స్వచ్ఛ తపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా వేసిన పెయింటింగ్‌ను ఢిల్లీ బృందం సభ్యులు పరిశీలించారు. వీరి వెంట కార్యాలయ సిబ్బంది షాదుల్లాఖాన్, ప్రవీణ్, రాజు పాల్గొన్నారు.

చోరీ కేసు చేధించిన చేర్యాల పోలీసులు

7 తులాల బంగారం, 30 తులాల వెండి రికవరీ
నిందితుడి రిమాండ్

చేర్యాల : కొమురవెల్లి మండల కేంద్రంలో జరిగిన ఓ చోరీ కేసును చేర్యాల పోలీసులు చేధించారు. నిందితుడిని అరెస్టు చేయడంతో పాటు అతని వద్ద 7 తులాల బం గారు, 30 తులాల వెండి ఆభరణాలను రికవరీ చేశారు. చోరీ విషయమై చేర్యాల సర్కిల్ కార్యాలయంలో గురువారం హుస్నాబాద్ ఏసీపీ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 3, 2016న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ మండలంలోని సూరారం గ్రామానికి చెందిన సాయిధన్‌రాజ్ అనే యువకుడు కొమురవెల్లి జాతరకు వచ్చి మండల కేంద్రంలోని దొడ్ల సిద్దయ్య ఇంట్లో చోరీకి పాల్పడ్డాడు. అనంతరం బాధితుల ఫిర్యాదు మేరకు కొమురవెల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ సాగిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం కొమురవెల్లి–గౌరాయపల్లి రహదారిలో అనుమానస్పదంగా తచ్చాడుతున్న సాయిధన్‌రాజ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో దొడ్ల సిద్దయ్య ఇంట్లో చోరీకి పాల్పడిన విషయాన్ని వెల్లడించినట్లు పేర్కొన్నారు. అనంతరం అతని ద్వారా 7 తులాల బంగారు అభరణాలు, 30 తులాల వెండి ఆభరణాలు రికవరీ చేసి బాధితులకు అప్పగించడంతో సాయిధన్‌రాజ్ కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. కమిషనర్ శివకుమార్ అదేశాల మేరకు చేర్యాల పోలీసులు, సిద్దిపేట సీసీఎస్ వారు అధునిక సాంకేతికతను ఉపయోగించి కేసును చేధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏసీపీ సీఐ చంద్రశేఖర్, కొమురవెల్లి ఎస్ఐ సతీష్‌కుమార్, సీసీఎస్ పోలీసులు, చేర్యాల పోలీస్ సిబ్బంది శ్రావణ్‌కుమార్, సంతోష్‌లను అభినందించారు. త్వరలో వైన్ షాపుల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠాను పట్టుకుంటామని, అపరిచిత వ్యక్తులు పట్టణాలు, గ్రామాల్లో సంచరిస్తే 100కు ఫోన్ చేయాలని లేదా తమకు సమాచారం అందించాలని కోరారు. వైన్‌షాపుల దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించినట్లు పేర్కొన్నారు.



నిందితుడితో ఏసీపీ, సీఐ, ఎస్ఐ

లూయిా బ్రెయిలీ జయంతి వేడుకలు

డీఆర్‌డీఏ, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బ్రెయిలీ జయంతి

సిద్దిపేట అర్బన్ : సిద్దిపేట ఎంపీడీవో కార్యాలయంలో లూయిా బ్రెయిలీ జయంతి వేడుకలు డీఆర్‌డీఏ, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని డీఆర్‌డీఏ పీడీ ఏగొండ స్వామి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లూయిా బ్రెయిలీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ధైర్యంగా ముందడుగు వేయాలన్నారు. అంధుల కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. సదరణ్ సర్టిఫికెట్లు, పెన్షన్ సమస్యలుంటే పరిష్కరిస్తామన్నారు. అంధుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య మాట్లాడుతూ వికలాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే లక్ష రూపాయల ప్రోత్సాహక బహుమతి అందజేస్తున్న సీఎం కేసీఆర్‌కు వికలాంగుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా 20 మంది అంధులకు చేతికర్రలు అందించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జరీనాబేగం, డీఆర్‌డీఏ డీపీఎం రాజు, జిల్లా మాజీ సంక్షేమ అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కలను పరిశీలించిన సీజీజీ బృందం సభ్యులు

రాయపోల్ : హరితహారంలో నాటిన మొక్కలను సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్‌సీ బృందం సభ్యులు గురువారం మండలంలోని అనాజీపూర్ , కొత్తపల్లి, రాయపోల్, తదితర గ్రామాల్లో పర్యటించి మొక్కలను పరిశీలించారు. ఇందులో భగంగానే హరితహారంలో ఆయా గ్రామాల్లో నాటిన మొక్కల ఎదుగుదల, వాటి నిర్వహణ తదితర వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హరితహారంలో నాటిన మొక్కల నిర్వహణ తీరుపై బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బృందం సభ్యులు సత్యనారాయణ, రాజేశ్, శ్రీజ, డీఆర్‌డీఏ పీడీ ఏగొండ స్వామి, మండల ఉపాధిహామీ ఏపీవో మల్లారెడ్డి, టీఏలు చంద్రం, నర్సింహారెడ్డి, ఆయా గ్రామాల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.



రాయపోల్ గ్రామస్తులతో మాట్లాడుతున్న దృశ్యం

సిద్దిపేటను క్రీడల్లో చాంపియన్‌గా నిలుపాలి

మున్సిపల్ చైర్మన్ రాజనర్సు

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : సిద్దిపేటను క్రీడల్లో చాంపియన్‌గా నిలిపేందుకు అన్ని క్రీడావసతులను భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఏర్పాటు చేయించారని మున్సిపల్ చైర్మన్ రాజనర్సు అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్‌జూనియర్ అండర్ –10,12,14 బాలబాలికల విభాగంలో ఎంపికలు, టోర్నమెంట్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి చెందిన వారు మరింత కష్టపడి గెలుపు బాటలోకి రావాలన్నారు. జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాంరెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి దోహదపడుతాయన్నారు. మంత్రి ఓఎస్డీ బాల్‌రాజు మాట్లాడుతూ శారీరక, మానసిక ధృడత్వానికి క్రీడలు ఉపయోగపడుతాయన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో వెంకటస్వామి పాల్గొన్నారు.

హుస్నాబాద్‌ను పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దుదాం

- నగర పంచాయతీ కమిషనర్ కుమారస్వామి
- పలు పాఠశాలలు, కళాశాలల్లో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన సదస్సులు

హుస్నాబాద్, నమస్తే తెలంగాణ : హుస్నాబాద్ పట్టణాన్ని పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు పట్టణ వాసులు, విద్యార్థులు సహకరించాలని నగర పంచాయతీ కమిషనర్ కుమారస్వామి అన్నారు. గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలతో పాటు స్థానిక విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు జరిగాయి. ఈ సమావేశాల్లో కమిషనర్ మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని ఉపయోగించాలని, బహిరంగ మల, మూత్ర విసర్జన చేయకూడదన్నారు. ఇంటి యజమానులు, వ్యాపార, వాణిజ్య దుకాణాల వారు, కల్యాణమండపాల నిర్వాహకులు చెత్తను రోడ్లపైన వేయకుండా నగర పంచాయతీ వారు ఇచ్చిన పచ్చ, నీలం రంగు చెత్తబుట్టల్లో వేసి పారిశుద్ధ్య కార్మికులు తెచ్చే వాహనంలోనే వేయాలన్నారు. తడి, పొడి చెత్తను వేరువేరుగా పోగుచేయాలన్నారు. ప్లాస్టిక్‌ను నిషేధించినందున ఎవరు కూడా వాడకూడదన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంపై పూర్తి అవగాహన కలిగి ఉండి తల్లిదండ్రులతో పాటు కాలనీ వాసులకు కూడా వివరించాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌ను పూర్తిగా అమలు చేసి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాటిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి ఎక్కువ మొత్తంలో అభివృద్ధి నిధులు వస్తాయన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమాల్లో సానిటరీ ఇన్‌స్పెక్టర్ సాగర్, మెప్మా సీఆర్‌పీ పరకాల పద్మ, హెచ్‌ఎం బండారు మనీలు, సంఘమిత్ర జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వీరన్నయాదవ్, ప్రిన్సిపాల్ జెట్టి రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కుమారస్వామి


స్థలాన్ని పరిశీలిస్తున్న నగర పంచాయతీ చైర్మన్ చంద్రయ్య తదితరులు

నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలన

హుస్నాబాద్, నమస్తే తెలంగాణ : హుస్నాబాద్ నగర పంచాయతీ భవన నిర్మాణం కోసం కావాల్సిన స్థలాన్ని నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చందయ్య, కౌన్సిలర్లు గురువారం పరిశీలించారు. పట్టణ శివారులోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో కరీంనగర్ రోడ్డు పక్కన ఉన్న ఎకరం స్థలాన్ని చూశారు. భవన నిర్మాణానికి ఇప్పటికే రూ.50లక్షలు మంజూరయ్యాయని, స్థలం సమస్య కారణంగా భవన నిర్మాణం చేయలేక పోతున్నామని నగర పంచాయతీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య ఈ సందర్భంగా అన్నారు. భవన నిర్మాణానికి సరిపడా స్థలం ఉన్నందున కౌన్సిలర్లు, పట్టణ ప్రజల అభిప్రాయం తీసుకొని ఇక్కడే నిర్మాణం చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో నగర కమిషనర్ కుమారస్వామి, వైస్ చైర్మన్ సుధాకర్, కౌన్సిలర్లు గాదెపాక రవీందర్, కేడం నారాయణ, ఎండీ అన్వర్, ఏఈ రాజేశం, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మల్లంపల్లిలో ఉచిత వైద్యశిబిరం


వైద్య పరీక్షలు చేయించుకునేందుకు వచ్చిన గ్రామస్తులు

అక్కన్నపేట : మండలంలోని మల్లంపల్లిలో హుస్నాబాద్ ప్రభుత్వ దవాఖాన ఆధ్వర్యంలో గురువారం ఎన్‌సీడీ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు సుమారు 210 మందికి బీపీ, షుగర్‌తో పాటు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కాగా, ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ గూళ్ల భాగ్య, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మ్యాక నారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ, పాలకమండలి సభ్యులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

'హెడ్‌కానిస్టేబుల్‌కి బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు'


అకున్ సబర్వాల్ నుంచి అవార్డు తీసుకుంటున్న ముకుందరెడ్డి

హుస్నాబాద్, నమస్తే తెలంగాణ : హుస్నాబాద్ ఎక్సైజ్‌శాఖ సర్కిల్ కార్యాలయంలో పనిచేసే హెడ్ కానిస్టేబుల్ పీముకుందరెడ్డికి రాష్ట్ర స్థాయి బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు వచ్చింది. సిద్దిపేట జిల్లాను గుడుంబా రహిత జిల్లాగా తయారు చేయడంలో భాగస్వాములైన ఎక్సైజ్ అధికారులు, సిబ్బందికి ఇటీవల అవార్డులు ప్రకటించారు. ఇందులో భాగంగా హుస్నాబాద్ ప్రాంతంలో గుడుంబా నివారణకు విశేష కృషి చేసినందుకు గాను ముకుందరెడ్డికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ అవార్డు అందజేశారు. కాగా, ముకుందరెడ్డికి అవార్డు రావడంపై హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ విజయలక్ష్మి, ఎస్‌ఐ శర్వాణి, కానిస్టేబుళ్లు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఉత్తమ సేవలందించి మరిన్ని అవార్డులు పొందాలని కోరుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు.

పీఆర్‌టీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో పావని

బెజ్జంకి : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో గురువారం పీఆర్‌టీయూటీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆ సంఘ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈవో పావని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పెండాల బాలయ్య, సంఘ బాధ్యులు బుచ్చిరెడ్డి, లక్ష్మారెడ్డి, రమణారెడ్డి, శంకర్, కవిత, రత్నప్రభ పాల్గొన్నారు.

హుస్నాబాద్ కవులకు సావిత్రిబాయి పూలే రాష్ట్ర పురస్కారాలు

హుస్నాబాద్‌రూరల్ : సావిత్రిబాయి పూలే 187వ జయంతి సందర్భంగా హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన కవులు వడ్డెపల్లి మల్లేశం, నాదమునుల రామారావులు సావిత్రిబాయి పూలే ప్రజా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అందజేసిన రాష్ట్ర పురస్కారాలు పొందారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బుధవారం హన్మకొండలోని అంబేద్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో సంఘం జాతీయ అధ్యక్షుడు యేపూరి వెంకటేశ్వర్‌రావు చేతులమీదుగా ఈ ప్రాంత కవులు పురస్కారాలు అందుకున్నారు. తెలుగు భాషకు వీరు చేసిన సేవలకు గాను అవార్డులు అందుకోవడంపై పోరండ్ల సత్యనారాయణ, పిడిశెట్టి రాజు, కౌన్సిలర్ గాదెపాక రవీందర్, ప్రతిభా భారతిలు హర్షం వ్యక్తం చేశారు.

బియ్యం లారీ బోల్తా

చిన్నకోడూరు : అతి వేగంతో బియ్యం లారీ బోల్తాపడిన సంఘటన రామంచ శివారులోని ఆదిపెరుమాళ్ల హనుమాన్ ఆలయం సమీపంలో రహదారిపై గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట నుంచి జక్కాపూర్‌కు సివిల్ సప్లై బియ్యాన్ని తీసుకెళుతున్న లారీ మార్గమధ్యలో బ్రిడ్జి పైన రెండు లారీలు ఒకే సారి అతి వేగంతో ప్రయాణించడంతో అదుపు తప్పి కల్వర్టును ఢీకొట్టి రోడ్డు కిందకు దూసుకుపోయింది. ఈ లారీలో ప్రయాణిస్తున్న ముగ్గురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

ఎస్సీ సెల్ డివిజన్ కన్వీనర్ ఎంపిక

సిద్దిపేట మున్సిపాలిటీ : కాంగ్రెస్ ఎస్సీ సెల్ డివిజన్ కన్వీనర్‌గా సిద్దిపేట పట్టణానికి చెందిన పంగ సాయికుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు గురు వారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలెంక నర్సింహులు, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడితో కలిసి సాయికుమార్ విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, గణేష్, యాదగిరి,పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న చిట్టి గోపాల్‌రెడ్డి

అక్కన్నపేట : మండలంలోని గౌరవెల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం వినియోగదారుల హక్కుల పరిరక్షణపై ఆ సంఘం జిల్లా సభ్యులు, డివిజన్ అధ్యక్షుడు చిట్టి గోపాల్‌రెడ్డి అవగాహన కల్పించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే వినియోగదారుల హక్కులను తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి వస్తువు కొనుగోలుకు సంబంధించిన రశీదును పొందాలన్నారు. వస్తువు నాణ్యతతో పాటు ధర విషయంలో వినియోగదారులు రాజీపడవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెల్దండి శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు గంగిశెట్టి మహేందర్, ఉపాధ్యాయులు జంగపల్లి వెంకటనర్సయ్య తదితరులు ఉన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలి

హుస్నాబాద్‌రూరల్ : విద్యార్థులు క్రమశిక్షణ భావాన్ని అలవర్చుకొని గొప్పవారిగా ఎదుగాలని జాగృతి కళాసమితి అధ్యక్షుడు వడ్డెపల్లి మల్లేశం అన్నారు. గురువారం మండలంలోని పొట్లపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో జాగృతి కళాసమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ మనిషి పుట్టుక సాధారణమైనా, జీవితం మాత్రం అసాధారణంగా గడుపాలన్నారు. చరిత్రలో ఎందరో మహనుభావులు పేద కుటుంబంలో పుట్టిన వారేనని, కృషి, క్రమశిక్షణ, అంకితభావంతో వారు జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదిగారన్నారు. వారి జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఆత్మస్థైర్యం, బాధ్యతాయుతంగా చదివి తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టీ లక్ష్మారెడ్డి, ఎర్రమరాజు దేవరాజు, కవి ఇనుకొండ నర్సింహారెడ్డి, వలివోజు జగదీశ్వర్, నారోజు చంద్రమౌళి, బస్వప్రతి లక్ష్మయ్య, ఉపాధ్యాయులు పూల ఈశ్వర్‌రెడ్డి, దూమ్మ, జ్యోతి, సదానందం, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వడ్డెపల్లి మల్లేశం

జాలపల్లిలో అక్రమ మ్యూటేషన్లను రద్దు

- రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్‌పై విచారణ
- 108 ఎకరాల భూ ముల్లో ట్యాంపరింగ్ నిర్ధారణ
- అక్రమ మ్యూటేషన్లను రద్దు చేసిన తహసీల్దార్

మద్దూరు : జాలపల్లి గ్రామ రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్(దిద్దుబాటు)పై ఇన్‌చార్జి తహసీల్దార్ జె.శైలజ గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గ్రామానికి సంబంధించిన పహణీ, 1-బీ రికార్డులు, రైతుల పాసుపుస్తకాలతో పాటు పలువురు రైతులకు సంబంధించిన భూముల వద్దకు క్షేత్రస్థాయిలోకి వెళ్లి వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేశారు. అదే విధంగా ఫిర్యాదు చేసిన రైతుల నుంచి పూర్తి సమాచారాన్ని తహసీల్దార్ సేకరించారు. అనంతరం తహసీల్దార్ శైలజ మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన 108 ఎకరాల భూ వివరాలు రికార్డుల్లో ట్యాంపరింగ్ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించామని వెల్లడించారు. మల్కి సంజీవరెడ్డి అనే వ్యక్తి రికార్డుల్లో అక్రమంగా అతనితో పాటు కుటుంబసభ్యుల వివరాలను నమోదు చేసుకున్నారని తెలిపారు. కొంతమంది రైతుల ఖాతాలను మార్చివేసి అక్రమంగా కొంత భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు సమాచారం ఉందని తెలిపారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమికి సంబంధించిన మ్యూటేషన్లను వెంటనే రద్దు చేస్తున్నట్లు తహసీల్దార్ ప్రకటించారు. ఇప్పటికే అక్రమంగా పాసుపుస్తకాలు పొందిన భూమికి సంబంధించిన పాసుపుస్తకాలను రద్దు చేయాలంటూ ఆర్డీవోకు సిఫారసు చేయనున్నట్లు చెప్పారు. విచారణ అంశాన్ని వీఆర్వో ద్వారా సంజీవరెడ్డికి చేరవేశామని అతను తన వద్ద ఉన్న ఆధారాలతో తహసీల్ కార్యాలయంలో కలుస్తానని బదులిచ్చారని తెలిపారు. రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్‌తో సంబంధం ఉన్న వ్యక్తులు, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కాగా విచారణలో తమ దృష్టికి వచ్చిన అంశాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందజేస్తానని తహసీల్దార్ శైలజ చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూర గంగాధర్, ఆర్ఐ సంతోష్, వీఆర్వో బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.


పంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహిస్తున్న తహసీల్దార్ శైలజ

నాగపురిలో సంక్రాంతి క్రీడోత్సవాలు


చేర్యాల : నాగపురిలో యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7 నుంచి 15వ తేదీ వరకు క్రీడోత్సవాలు నిర్వహించనున్నట్లు సంఘం ప్రతినిధులు మేరబోయిన శ్రీశైలం, సిద్రమైన కర్ణాకర్, ఎం.మహేష్ తెలిపారు. పట్టణంలో గురువారం వారు మాట్లాడుతూ క్రీడోత్సవాల్లో క్రికెట్, వాలీబాల్, క్యారమ్స్, చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈ నెల 5వ తేదీ నుంచి పేర్లు నమోదు చేసుకోవాలని, విజయం సాధించిన టీమ్స్‌కు నగదు బహుమతులు అందిస్తామన్నారు. సమావేశంలో డి.రమేశ్, జి.సత్యం, డి.మహేష్ తదితరులున్నారు. మరిన్ని వివరాలకు 9849069056, 8500390321 సంప్రదించాలని సూచించారు.

నేటి నుంచి గ్రామాల్లో సామాజిక తనిఖీ

మద్దూరు : మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం(ఎన్ఆర్ఈజీఎస్)లో భాగంగా 01-01-2017 నుంచి 31-10-2017 వరకు గ్రామాల్లో జరిగిన పనులపై శుక్రవారం నుంచి సామాజిక తనిఖీ బృందాల ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ(సోషల్‌ఆడిట్) జరుగుతుందని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసవర్మ తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో శ్రీనివాసవర్మ విలేకరుల సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ పది బృందాల ఆధ్వర్యంలో బైరాన్‌పల్లి, నర్సాయపల్లి, వల్లంపట్ల, కూటిగల్, లద్నూర్, మర్మాముల, గాగిళ్లాపూర్, బెక్కల్, ధూల్మిట్ట, రేబర్తి, కమలాయపల్లి గ్రామాల్లో సామాజిక తనిఖీ నిర్వహిస్తాయని తెలిపారు. ఈ పది గ్రామాల్లో ఈ నెల 12వ తేదీ వరకు సామాజిక తనిఖీ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఒక్కో తనిఖీ బృందంలో ఒక డీఆర్పీ, ముగ్గురు వీఎస్‌ఏలు ఉంటారని తెలిపారు. వీరు నేరుగా కూలీల వద్దకు వెళ్లి పనులపై తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. ఈ పది తనిఖీ బృందాలను ఎస్సార్పీ తిరుపతి పర్యవేక్షిస్తారని ఎంపీడీవో వివరించారు. పది గ్రామాల్లో సామాజిక తనిఖీ పూర్తయిన తర్వాత మరో పది గ్రామాల్లో సామాజిక తనిఖీలు కొనసాగుతాయన్నారు. సామాజిక తనిఖీల అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ ప్రజా వేదికను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే డీఆర్పీలు, వీఎస్‌లకు సామాజిక తనిఖీలపై శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. అదేవిధంగా గ్రామాల్లో ఏదైన నూతన నిర్మాణాలను చేపట్టినప్పుడు తప్పనిసరిగా ఆయా గ్రామ పంచాయతీల అనుమతులను పొందాలని ఎంపీడీవో ప్రజలకు సూచించారు. ప్రధానంగా నూతన గృహ నిర్మాణాలు, కొత్త వెంచర్లు వాణిజ్య సముదాయాలు, దుకాణాలు, ఇతర వ్యాపార కేంద్రాలకు పంచాయతీల నుంచి విధిగా అనుమతిని పొందాలని, అనుమతి లేనిపక్షంలో వాటి నిర్మాణ పనులను నిలిపివేయడమే కాకుండా, కట్టడాలను కూల్చివేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ఇంచార్జి ఏపీవో గణేశ్, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

చెరువుల ఆక్రమణ పై తహసీల్దార్‌కు ఫిర్యాదు

చేర్యాల : వేచరేణి గ్రామ శివారు పరిధిలోగల కొండయ చెరువు, తాళ్ళకుంట, ఎర్రకుంట, తుమ్మలకుంట, అబ్బాయికుంటలు ఆక్రమణలకు గురయ్యాయని, వాటిని సంరక్షించాలని కోరుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు గురువారం తహసీల్దార్ అరుణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుంటల పక్కన ఉన్న రైతులు చెరువుల భూములను ఆక్రమిస్తున్నారని, వెంటనే సర్వేయర్‌తో కొలతలు వేయించి హద్దులు నిర్ణయించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సర్పంచ్ తాళ్లపల్లి జ్యోతివెంకట్‌గౌడ్, ఎంపీటీసీ బింగి కనకమ్మకనకయ్య, సహకార సంఘం నాయకులు పొలబోయిన శంకర్, చంద్రయ్య, మాదయ్య, దశరథం, కనకయ్య, అంజయ్య, లింగం, డాకుల మాధవరెడ్డి తదితరులున్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

మల్లన్నను దర్శించుకున్న ఏసీపీ మహేందర్

చేర్యాల : కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారిని గురువారం హుస్నాబాద్ ఏసీపీ మహేందర్ దర్శించుకున్నారు. చేర్యాల సీఐ చంద్రశేఖర్, కొమురవెల్లి ఎస్ఐ సతీష్‌కుమార్‌లతో కలిసి ఏసీపీ మహేందర్ ఆలయానికి వెళ్లగానే ఆలయ సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఏసీపీ మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు నీల శేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కొత్త శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.


స్వామి వారి ఆలయంలో ఏసీపీ మహేందర్

వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

చేర్యాల : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అన్ని వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.అప్పాయమ్మ, డీపీవో(లెప్రసీ) అధికారి రవి కోరారు. గురువారం రాంపూర్‌లో అసాంక్రమిక దీర్ఘకాల వ్యాధిగ్రస్తుల స్కీనింగ్ క్యాంప్‌ను సర్పంచ్ రంగు లావణ్యశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ వ్యాధులను ముందస్తుగా గుర్తిస్తే భారీ ప్రమాదాలను తగ్గించుకోవచ్చని, ప్రజలు ఉచిత వైద్య క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం 102 మందికి పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యాధులకు గురైన వారిని గుర్తించి వారికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో కొమురవెల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి స్వప్నిక, హెచ్ఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఏఎన్ఎం, సిబ్బంది పాల్గొన్నారు.

చదువుల్లో విద్యార్థులను ప్రోత్సహించాలి

చేర్యాల : సర్కారు బడుల్లో అభ్యసిస్తున్న విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎంఈవో జి.రాములు కోరారు. పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో గురువారం ఎస్టీయూ డైరీ, క్యాలెండర్-2018ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లాను టెన్త్ ఫలితాల్లో మొదటి స్థానంలో నిలుపాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఆర్.శ్రీనివాస్, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడు వి.ప్రభాకర్, జిల్లా కార్యదర్శులు బి.కనకయ్య, విష్ణుమూర్తి, చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలాల బాధ్యులు జి.అశోక్, ఆర్.కనకయ్య, కె.స్వర్ణకుమార్, జే.శ్రీనివాస్, సాజిద్‌పాషా, ఎ.రాజేందర్, ఎస్.యాదగిరి, రాజయ్య, డి.లక్ష్మారెడ్డి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


చేర్యాల : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో


మద్దూరు : క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో

మహిళ టీచర్లకు ఘన సన్మానం

పట్టణంలోని వికాస్ గ్రామర్ స్కూలులో బుధవారం రాత్రి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలాలకు చెందిన 10 మంది మహిళ ఉపాధ్యాయులను టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు బి.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహిళ ఉపాధ్యాయులు పి.వెంకటరమణ, ఎ.పావనమ్మ, టి.పద్మ, డి.వాణి, సీహెచ్.మంజుల, నజీయాసల్మా, ఎం.సుశీల, బి.అనురాధ, బి.శారద, బి.సరోజినిదేవీలను సన్మానించారు. కార్యక్రమంలో చేర్యాల సర్పంచ్ ముస్త్యాల అరుణ, మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి, ఇన్‌చార్జి ఎంఈవో జి.రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు బి.బాల్‌రెడ్డి, కార్యదర్శి సిహెచ్.యాదగిరి, కె.ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

మద్దూరు : తెలంగాణ రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూటీఎస్) క్యాలెండర్-18ను గురువారం మండల విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో మొగుళ్ల నర్సింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ మండల అధ్యక్షుడు కర్రోళ్ల స్వర్ణకుమార్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బస్వరాజు కనుకయ్య, విజయ్‌కుమార్, నర్సయ్య, మండల కార్యదర్శి జంగిటి శ్రీనివాస్

జూనియర్ కళాశాల పై చర్యలు తీసుకోవాలి

చేర్యాల : పట్టణంలోని సాధన జూనియర్ కళాశాల నిర్వాహకులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకుడు కటకం అమరేందర్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో జరిగిన ఏబీవీపీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఎలాంటి అడ్మిషన్ ఫీజులు లేవంటూనే అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. విద్యార్థులకు టీసీలు, మెమోలో ఇవ్వకుండా వాళ్ళకు అనుబంధంగా ఉన్న డిగ్రీ కళాశాలల్లో చేరాలని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బ్రాహ్మండ్లపల్లి శ్రీకాంత్, కల్యాణం ధనుంజయ, ప్రశాంత్, శివ, భాను, రితీష్, ప్రశాంత్, కర్ణాకర్, పరమేష్, సంజీవులు, లింగం, నవీన్, రాజు, షేక్ మహబూబ్ పాల్గొన్నారు.

క్రీడలు శారీరక మానసికోల్లాసానికి దోహదం

మద్దూరు : శారీరక, మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో దోహద పడుతాయని ఎస్ఐ గోపాలరావు తెలిపారు. గురువారం యువక్రాంతి క్రీడోత్సవాలను ఎస్ఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలతో యువకుల మధ్య స్నేహభావం పెరుగుతుందన్నారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. వివేకానంద జయంతోత్సవాలను పురస్కరించుకొని క్రికెట్, వాలీబాల్ పోటీల నిర్వహణ అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఇర్రి రాజిరెడ్డి, ఏబీవీపీ కన్వీనర్ మనోజ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ

పథకాలపై కళాజాత

చేర్యాల : పెద్దరాజుపేట, నాగపురిలలో గురువారం ప్రభుత్వ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరితహారం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరధ, ఆసరా, ఆరోగ్యలక్ష్మి, కల్యాణలక్ష్మి, నిరంతర విద్యుత్ తదితర పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గురువారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కుమార్, సారధి టీం లీడర్ జాగోరే రవి, కళాకారులు ఉన్నారు.

స్తంభాలు ఏర్పాటు చేయండి

చేర్యాల : చుంచనకోటలో ప్రజల అవసరాలకు అనుగుణంగా 20 విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఏడీఈ సత్తయ్యకు ఉపసర్పంచ్ గొర్రె శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో ప్రతి ఇంటికి కరెంటు కనెక్షన్ మంజూరు అయ్యిందని, కరెంటు స్తంభాలు దూరంగా ఉండడంతో సర్వీస్ వైర్ల కోసం ప్రజలు కర్రలను పాతుకున్నట్లు తెలిపారు. బలమైన గాలులు వీచిన, పశువులు కర్రలకు తాకినప్పుడు సర్వీస్ వైర్లు తెగిపోయి విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. అధికారులు స్తంభాలు, విద్యుత్ లైన్స్ ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- ఈ నెల 31వరకు గ్రామాల్లో ఎన్‌సీడీ కార్యక్రమం
- డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా. ప్రభాకర్


వైద్య పరీక్షలను నిర్వహిస్తున్న డా. ప్రభాకర్

మద్దూరు: ప్రజారోగమ్యే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా. ప్రభాకర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంతో పాటు లద్నూర్ సలాఖపూర్ గ్రామాల్లో ప్రారంభమైన ఎన్‌సీడీ(అసంక్రమిక వ్యాధుల)సమగ్ర ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డా.ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్‌సీడీ కార్యక్రమంలో భాగంగా అసంక్రమిక వ్యాధులైనటువంటి రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బులకు సంబంధించిన పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ఆధారంగా త్వరలో ప్రభుత్వం సంబంధిత వ్యాధుల లక్షణాలు కలిగిన వ్యక్తులను గుర్తించి వారికి ఎన్‌సీడీ కిట్‌లను అందించేందుకు యోచిస్తున్నదన్నారు. అదేవిధంగా పరీక్షల అనంతరం శస్త్రచికిత్స అవసరమైన పక్షంలో వారిని సంబంధిత దవాఖానకు తరలించడం జరుగుతున్నదన్నారు. 30 ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరు గ్రామాల్లో ఈ పరీక్షలను చేయించుకోవాలని కోరారు. మద్దూరు, లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 20 గ్రామాల్లో ఈ నెల 31 వరకు అసంక్రమిక వ్యాధుల సమగ్ర ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే వ్యక్తులు తమ వెంట ఆధార్‌కార్డును తీసుకొని పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ప్రజలకు సంపూర్ణమైన ఆరోగ్యాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో జిల్లా వ్యాప్తంగా ఈ ఎన్‌సీడీ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీ జిల్లా కోఆర్డినేటర్ డా. రాజేందర్, డివిజన్ ఇన్‌చార్జి డా. కొండయ్య, హెల్త్ సూపర్‌వైజర్లు రాజయ్య, అనాంబిక, ఏఎన్‌ఎంలు శోభ, నిర్మల, జ్యోతి, రత్న, హెల్త్ అసిస్టెంట్ రఘు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలి

రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకుడు ఎం.రాజయ్య


విద్యార్థులను ప్రశ్నలు అడుగుతున్న రాజయ్య

మిరుదొడ్డి : విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను ఉపాధ్యాయులు అందించాలని రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకుడు ఎం.రాజయ్య అన్నారు. గురువారం లక్ష్మీనగర్ గ్రామ పంచాయతీ ఆరెపల్లిలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయా సబెక్టుల్లో పలు పశ్నలను అడిగారు. విద్యార్థుల నుంచి సరైన జవాబులు రావడంతో సంతోషం వ్యక్తం చేసి, పాఠశాలలో జూన్ నుంచి విద్యార్థులకు నిర్వహించిన పరీక్ష పత్రాలను, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి ఇతర పాఠశాలలకు ఆదర్శంగా పాఠశాల ఉందన్నారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకుడు మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో విద్యార్థుల నుంచి మంచి ఫలితాలు రాబట్టే విధంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి ఎంఈవో జోగు ప్రభుదాస్, పరిశీలన బృందం సభ్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రముఖ పర్యాటక కేంద్రంగా రామసముద్రం చెరువు

చెరువు అభివృద్ధికి ముందుకొచ్చిన అంతరిక్ష్ ఏవియేషన్

దుబ్బాక టౌన్ : దుబ్బాక రామసముద్రం చెరువును రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తయారు చేస్తామని శాసనసభ అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం చెరువు కట్టను హైదరాబాద్‌కు చెందిన అంతరిక్ష్ ఏవియేషన్ సంస్థ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. చెరువు కట్టపై జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి ఏవియేషన్ ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రామసముద్రం చెరువును అత్యంత సుందరంగా అభివృద్ధి చేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వడమే లక్ష్యమన్నారు. రామసముద్రం చెరువును రాష్ట్రంలోనే మంచి పర్యాటక కేంద్రంగా తయారు చేయాలని సీఎం కేసీఆర్ కోరిక అని.. అది నేరవేర్చేందుకు మంత్రి హరీశ్‌రావు సహకారంతో సుందరంగా రూపుదిద్దుకుంటుందన్నారు. ప్రభుత్వ సహకారంతో పాటు చెరువును సుందరంగా తయారు చేసేందుకు హైదరాబాద్‌కు చెందిన అంతరిక్ష్ ఏవియేషన్ ప్రతినిధులు డాక్టర్. సి.నవీన్‌రెడ్డి, డా.పురుషోత్తంరెడ్డిలు ముందుకొచ్చారని తెలిపారు. వీరి సహకారంతో చెరువు కట్టపై మల్టీ గేమింగ్ సిస్టమ్, అడ్వెంచర్ గేమ్, బైకింగ్, ఇరువైపులా గ్రీనరీ ఏర్పాటుతో పాటు చెరువులో వాటర్ స్కూటర్, స్పీడ్‌బోట్ వంటి సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చినట్లు ఆయన తెలిపారు. చెరువు కట్ట చివరన రూ. 50 లక్షలతో పైలాన్‌ను ఏర్పాటు చేయనున్నామన్నారు. సుమారు 900ల మీటర్ల పొడువున చెరువు కట్టపై ఇప్పటికే ఎల్ఈడీ లైటింగ్‌ను ఏర్పాటు చేశామని పర్యాటకులు సైతం సందర్శిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం చెరువు కట్ట అభివృద్ధికి ఇటీవల రూ. 5 కోట్లు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. ఈ నిధులతో పర్యాటకంగా అద్భుతమైన హంగులతో తీర్చిదిద్దుతామన్నారు. నయా పైసా వృథా కాకుండా పనులు చేపట్టి పట్టణ ప్రజలు పిల్లాపాపలతో సంతోషంగా గడిపేందుకు టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుండెల్లి ఎల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ వంగ బాల్‌రెడ్డి, నాయకులు ఆసస్వామి, పర్సకృష్ణ, రొట్టె రమేష్, ఇస్తారిగల్ల స్వామి, కొంగరి రాజయ్య, భాస్కర్‌రెడ్డి, గన్నెభూంరెడ్డి, తునికి లింగం, మాజీ జడ్పీటీసీ అబ్బుల రాజలింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


చెరువును అంతరిక్ష్ ఏవియేషన్ ప్రతినిధులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సోలిపేట

పదిలో అద్భుత ఫలితాలు రాబట్టాలి


పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో విజయలక్ష్మి

కొండపాక: విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించి పదో తరగతి పరీక్షల్లో అద్భుత ఫలితాలను రాబట్టాలని డీఈవో విజయలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని దుద్దెడ, లకుడారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థులు చదువుతున్న తీరును పర్యవేక్షించారు. కొంత మంది విద్యార్థులను సంబంధిత విషయంలో ప్రశ్నలను అడుగగా విద్యార్థులు సమాధానాలు చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. గణితంలో సమస్యను ఇవ్వగా విద్యార్థులు సరైన సమాధానంతో లెక్కలను పూర్తి చేయడంతో విద్యార్థుల అభ్యసన తీరును డీఈవో అభినందించారు. పాఠశాలలో అమలు చేస్తున్న త్రీఆర్స్ కార్యక్రమాన్ని పరిశీలించారు. పాఠశాలల్లో ప్రత్యేక తరగతులను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. గతంలో కన్నా మెరుగైన ఫలితాలను రాబట్టేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని కోరారు. లకుడారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కల పెంపకం కోసం ఏర్పాటు చేసిన డ్రిప్ పైప్‌లైన్‌ను ఆమె ప్రారంభించారు. పాఠశాలలో పచ్చదనాన్ని పెంచాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.